ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -160 | పేజీలు - 8 | వెల - 03/- | సోమవారం15 సెప్టెంబర్ 2025

## పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మహిళలు రాణించాలి

తిరుపతిలో జాతీయ మహిళా సాధికారత కమిటీల సదస్సు ప్రారంభం
ముఖ్య అతిథిగా హాజరైన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా
మహిళా సాధికారతతోనే వికసిత్ భారత్ సాధ్యమన్న స్పీకర్
'నారీశక్తి వందన్' చట్టం ఒక చారిత్రాత్మక సంస్కరణ అని ప్రశంస
20కి పైగా రాష్ట్రాల నుంచి సదస్సుకు హాజరైన ప్రతినిధులు

2లో.



## మోదీ,బాబు నాయకత్వంలో ప్రగతి పథంలో ఏపీ

### విశాఖలో బీజేపీ 'సారథ్యం' యాత్ర లో జేపీ నడ్డా

వైసీపీ అవినీతి పాలనకు మోదీ, బాబు ముగింపు పలికారు
గత పాలనలో రాష్ట్రం అంధకారంలోకి వెళ్లిందంటూ తీవ్ర విమర్శలు
టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం పటిష్టంగా ఉందని వెల్లడి

**విశాఖ సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్:-** ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అవినీతి, అప్రజాస్వామిక విధానాలతో అంధకారంలోకి వెళ్లిపోయిందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ చీకటి రోజులకు చరమగీతం పాడారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యానించారు. మోదీ, చంద్రబాబుల సమర్థవంతమైనమిగతాది 2లో...



## సూపర్ విక్టరీ

### ఆసియా కప్ 2025లో పాకిస్థాన్‌పై భారత్ ఘన విజయం

తొలుత పాకిస్థాన్ స్కోరు 20 ఓవర్లలో 9 వికెట్లకు 127 పరుగులు
అద్భుతంగా రాణించిన భారత స్పిన్నర్లు కుల్దీప్, అక్షర్
25 బంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించిన భారత్
కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్

హైదరాబాద్/ **సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్:-**ఆసియా కప్ 2025లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం చెలాయించి 7 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. భారత బౌలర్ల ధాటికి పాకిస్థాన్ బ్యాటర్లు చేతులెత్తేయగా, 128 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా సునాయాసంగా ఛేదించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. సూర్య చివర్లో సిక్స్ కొట్టి మ్యాచ్ ను ముగించడం హైలైట్ గా నిలిచింది.
దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన మిగతాది 2లో...



## మంత్రి నారా లోకేశ్ పుత్రోత్సాహం...

లండన్ లో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' పురస్కారం అందుకున్న దేవాన్ష్
చదరంగంలో దూసుకుపోతున్న నారా దేవాన్ష్
'ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్'గా ప్రపంచ రికార్డుకు అరుదైన గుర్తింపు
కుమారుడి అవార్డు ప్రదానోత్సవానికి హాజరైన మంత్రి నారా లోకేశ్
దేవాన్ష్ ఘనత చూసి గర్వపడుతున్నానని లోకేశ్ వెల్లడి
పదేళ్ల వయసులోనే ఇప్పటికే మూడు ప్రపంచ రికార్డులు నెలకొల్పిన చిన్నారి
వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో ఘనంగా జరిగిన పురస్కార ప్రదానోత్సవం



2లో.

## బెగ్గర్ హోమ్‌లు జైళ్లలా ఉండరాదు

బిచ్చగాళ్ల వసతి గృహాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు
చేరిన 24 గంటల్లో యాచకులకు వైద్య పరీక్షలు తప్పనిసరి
పౌష్టికాహారం, పరిశుభ్రత, నైపుణ్య శిక్షణ అందించాలి
నిర్లక్ష్యంతో మరణిస్తే అధికారులపై చర్యలు, పరిహారం
నివాసితులకు చట్టపరమైన హక్కులపై అవగాహన కల్పించాలి
ఆరు నెలల్లో మార్గదర్శకాలు అమలు చేయాలని ఆదేశం



## 200 రోజులు గడిచినా మృతదేహాలు వెలికితీయరా?..

### రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫైర్

ఎస్‌ఎల్‌బీసీ సొరంగం కూలి 200 రోజులు పూర్తి
ఆరుగురు మృతదేహాలు ఇంకా వెలికితీయని ప్రభుత్వం
కాంగ్రెస్ సర్కారుపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర విమర్శలు
బాధితులకు పరిహారం కూడా ఇవ్వలేదని ఆరోపణ
ఈ ఘటనపై బీజేపీ మౌనాన్ని ప్రశ్నించిన కేటీఆర్



హైదరాబాద్/ **సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్:-** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్‌బీసీ) సొరంగం కూలిన ఘటన జరిగి 200 రోజులు దాటినా ఆరుగురు కార్మికుల మృతదేహాలను వెలికితీయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ సర్కారు నేరపూరిత నిర్లక్ష్యం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు ఆదివారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఆయన ప్రభుత్వ తీరును తప్పుబట్టారు.మిగతాది 2లో...

## జూబ్లీహిల్స్‌లో గెలిచి తీరాలి

### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ నాయకులకు, కా ర్యకర్తలకు పిలుపు



హైదరాబాద్/ **సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్:-** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం ఉప ఎన్నికలో గెలుపొందినట్టే జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి జరగబోయే ఉప ఎన్నికల్లోనూ పార్టీ అభ్యర్థిని గెలిపించి అధిష్టానానికి కానుకగా ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్టీ నాయకులకు, కా ర్యకర్తలకు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగనున్న నేపథ్యంలో ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మె ల్సీ బి.మహేష్ కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి సు ధాకర్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, ఏఐసిసి కార్యదర్శి విశ్వనాథన్, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, అభ్య ర్థి ఎంపికను అధిష్టానం చూసుకుంటుందని చెప్పా రుమిగతాది 2లో...



## నేటినుంచి కాలేజీలు నిరవధిక బంద్

ఇంజినీరింగ్, వృత్తివిద్యా, డిగ్రీ, పీజీ కళాశాలలు నిరవధిక బంద్
ఫీజు బకాయిలు తక్షణమే విడుదల చేయాలి
టోకెన్లు ఇచ్చిన రూ.1800 కోట్లు 21లోగా చెల్లించాలి
ఈనెల 23 లేదా 24న హైదరాబాద్‌లో భారీ బహిరంగసభ

హైదరాబాద్/ **సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్:-** రాష్ట్రంలో ఇంజినీరింగ్‌సహా వృత్తి విద్యా కాలేజీలు, డిగ్రీ, పీజీ కాలేజీలు సోమవారం నుంచి మూతపడనున్నాయి. కాలేజీలకు తాళం వేయాలని కాలేజీ యాజమాన్యాలు నిర్ణయించాయి. నిరవధిక బంద్ చేయనున్నట్టు ప్రకటించాయి. వివిధ విశ్వవిద్యాలయాల పరిధిలో ఇంజినీరింగ్, బీ ఫార్మసీ, ఎం ఫార్మసీ, బీఈడీ పరీక్షలను బహిష్కరించాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సుమారు రూ.ఎనిమిది వేల కోట్లను వెంటనే విడుదల చేయాలంటూ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎఫ్‌ఏటీహెచ్‌ఐ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.మిగతాది 2లో...

# మహిళా సాధికారత .. సాకార దిశగా



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పార్లమెంటరీ కమిటీ చైర్ పర్సన్, ఎంపీ దగ్గుపాటి పురంధరేశ్వరి



లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా గారికి జ్ఞాపికను అందజేస్తున్న రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర మంత్రి పయ్యావులకేశవ్ తదితరులు



జాతీయస్థాయి సదస్సులో పాల్గొన్న లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్,శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్,పార్లమెంటరీ కమిటీ చైర్ పర్సన్, ఎంపీ దగ్గుపాటి పురంధరేశ్వరి తదితరులు

**తిరుపతి ప్రతినిధి, సెప్టెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
దేశంలో తొలి జాతీయ మహిళా సాధికారత సాధనకు దిశగా కీలక నిర్ణయాలు తీసుకునేందుకు పార్లమెంటరీ,శాసనసభ కమిటీల తొలి జాతీయ సదస్సును తిరుపతి వేదికగా నిర్వహిస్తున్నారు. తిరుపతి శివారులోని రాహుల్ కన్వెన్షన్ లో ఆది, సోమవారాల్లో రెండు రోజులపాటు జరగనున్న తొలి జాతీయస్థాయి కాన్ఫరెన్స్ అఫ్ పార్లమెంటరీ , లెజిస్లేటివ్ కమిటీస్ ఆన్ ఎంపవర్మెంట్ ఆఫ్ విమెన్ (తొలి జాతీయ మహిళా సాధికారత సదస్సు) ఆదివారం ప్రారంభమైంది. జాతీయ స్థాయిలో జరిగే సదస్సుకు దేశం నలమూలల నుంచి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య సభ్యులు హాజరుకానున్న ఈ సమావేశాన్ని గుర్తుండిపోయేలా చేపడుతున్నారు.

**సాధికారిక అజెండా అంశాలు: -**
దేశం నలమూలల నుంచి మహిళా ప్రతినిధులు పాల్గొననున్నారు."కొత్త సాంకేతిక సవాళ్లను ఎదుర్కొని మహిళా సాధికారిత" అంశాలను దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కల్పిస్తూ " వికసిత్ భారత్ కోసం మహిళా ఆధ్వర్యంలో అభివృద్ధి" అనే అంశాలను చర్చించనున్నారు. బయో సెక్యూరిటీ, సైబర్ సెక్యూరిటీ, ఏఐ, రోబో టిక్స్, డిజిటల్ భద్రత, వ్యవసాయ రంగాల్లో ఉన్న సవాళ్లపై చర్చించి తీర్మానం చేయనున్నారు.

**ప్రధాన అంశాల నిర్వహణ: -**
తిరుపతి శివారులోని రాహుల్ కన్వెన్షన్ లో జరిగే ప్రారంభోత్సవ సమావేశానికి లోక్ సభ స్పీకర్ ఓంబిర్లా , రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్, శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ,పార్లమెంటరీ కమిటీ (మహిళా సాధికారత) చైర్ పర్సన్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి హాజరయ్యారు. ప్రధాన అంశాలపై చర్చించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం అతిథులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు జాతీయస్థాయి ముఖ్య సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు మహిళలు రాణించాలి

**: తిరుపతిలో స్పీకర్ ఓం బిర్లా**

**తిరుపతి ప్రతినిధి, సెప్టెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
మహిళలు విద్యావంతులై, స్వావలంబన సాధించినప్పుడే భారత్ సమ్మిళిత, అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా స్పష్టం చేశారు. మహిళా నేతృత్వంలో సాగే అభివృద్ధే 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవడానికి బలమైన పునాది అని ఆయన అన్నారు. తిరుపతిలో తొలిసారిగా నిర్వహిస్తున్న పార్లమెంటు, రాష్ట్రాల మహిళా సాధికారత కమిటీల జాతీయ సదస్సును ఆయన ఆదివారం ప్రారంభించారు.'వికసిత్ భారత్ కోసం మహిళా నేతృత్వంలో అభివృద్ధి' అనే ప్రధాన అంశంతో ఈ రెండు రోజుల సదస్సు జరుగుతోంది. మహిళల అవసరాలకు తగిన బడ్జెట్ రూపకల్పన, ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేలా మహిళలను శక్తివంతం చేయడం వంటి కీలక అంశాలపై ఇందులో చర్చిస్తారు. ఈ జాతీయ సదస్సుకు 20కి పైగా రాష్ట్రాల నుంచి చట్టసభల ప్రతినిధులు, విధాన రూపకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓం బిర్లా మాట్లాడుతూ, దేశ ప్రగతిలో మహిళా సాధికారత, శిశు సంక్షేమం అనేవి సాధారణ అంశాలు కాదని, అవే దేశానికి పునాదులని నొక్కిచెప్పారు. పంచాయతీల నుంచి పార్లమెంటు వరకు ప్రతి స్థాయిలో మహిళల భాగస్వామ్యం పెరగాలని ఆయన ఆకాంక్షించారు. చట్టాలు, విధానాల రూపకల్పనలో మహిళల పాత్ర పెరిగినప్పుడే వారు చారిత్రకంగా ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించగలరని తెలిపారు.
ప్రభుత్వ నిబద్ధతకు 'నారీశక్తి వందన్ అధినియమ్' బిల్లు ఒక చారిత్రక నిదర్శనమని ఓం బిర్లా కొనియాడారు. కొత్త పార్లమెంటు భవనంలో ఆమోదం పొందిన తొలి బిల్లు ఇదేనని గుర్తుచేశారు. ఈ చట్టం ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే కొత్త తరం మహిళా నాయకులను సిద్ధం చేస్తుందని ఆయన వివరించారు.
ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్, పార్లమెంటరీ మహిళా సాధికారత కమిటీ ఛైర్‌పర్సన్ దగ్గుబాటి పురందేశ్వరి, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు, రాష్ట్ర మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మోదీ,బాబు నాయకత్వంలో ప్రగతి పథంలో ఏపీ

**(మొదటి పేజి తరువాయి)**
నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సరికొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందని అన్నారు.
విశాఖపట్నంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చేపట్టిన 'సారథ్యం' యాత్ర ముగింపు సభకు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "2014కు ముందు దేశంలో వారసత్వ, అవినీతి రాజకీయాలు రాజ్యమేలాయి. అదే తరహాలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆంధ్రప్రదేశ్ సర్వనాశనమైంది. రాష్ట్ర ప్రజలను గత పాలకులు దారుణంగా మోసం చేశారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడటంతో ఏపీ మళ్లీ పునరుజ్జీవనం పొందుతోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రధాని మోదీ నాయకత్వంలో 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్' అనే నినాదంతో దేశం ముందుకు సాగుతోందని నడ్డా గుర్తుచేశారు. దశాబ్దాల నాటి అయోధ్య రామమందిర కలను సాకారం చేయడం, ట్రిపుల్ తలాక్ రద్దు, జీఎస్టీ వంటి చారిత్రక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న ఘనత మోదీ ప్రభుత్వానిదేనని ఆయన కొనియాడారు.
ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన నడ్డా, రాష్ట్రానికి కేటాయించిన పలు కీలక ప్రాజెక్టులను ప్రస్తావించారు. సాగర్ మాల పథకం కింద 14 పోర్టుల నిర్మాణం, విశాఖపట్నం, కాకినాడ, తిరుపతిలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయడం, జాతీయ రహదారుల విస్తరణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం పెద్దపీట వేస్తోందన్నారు. విద్య, ఆరోగ్య రంగాల్లో పది కేంద్ర విద్యాసంస్థలు, ఆరు కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి రూ.625 కోట్ల నిధులు విడుదల చేశామని, దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు, అమృత్ భారత్, వందే భారత్ వంటి ఆధునిక రైల్వే సేవలతో రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని వివరించారు.
ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీని బలోపేతం చేయడంతో పాటు, మిత్రపక్షాలైన టీడీపీ, జనసేనలతో కలిసికట్టుగా పనిచేస్తామనే స్పష్టమైన సందేశాన్ని ఈ సభ ద్వారా నడ్డా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం స్థిరంగా ఉందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్‌లో గెలిచి తీరాలి

**(మొదటి పేజి తరువాయి)**
అయితే గెలిపించే బాధ్యతను మనం అందర మూ తీసుకోవాలన్నారు. భారీ మెజారిటీతో అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన సూచించారు. దీనికి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయం తో ముందుకు సాగాలన్నారు. ముఖ్యంగా పోలిం గ్ కేంద్రం వరకూ కమిటీలు, కార్యకర్తలు బాధ్యతతో పని చేయాలన్నారు. దీనిని పార్టీ నాయకులు జాగ్రత్తగా పర్యవేక్షించాలని సూచించారు. మీకు ఏదైనా అనుమానం, సందేహాలు, సమస్యలు వస్తే వెంటనే సంబంధిత మంత్రులను సంప్రదించాలని, ఇంకా అవసరమైతే తననూ కలవవచ్చని అన్నా రు. ప్రభుత్వం చేపట్టిన, ఇంకా చేపడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే బాధ్యతను తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటికీ కార్యకర్తలు వెళ్ళాలని, గ్రూపు మీటింగ్‌లు నిర్వహించుకోవాలని, అపార్ట్‌మెంట్స్‌ల వారీగా సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

**నెలాఖరులోగా నోటిఫికేషన్..**
ఇదిలాఉండగా ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉందని అన్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఈ నియోజకవర్గం గెలుపొందడం ద్వారా ప్రభుత్వ పని తీరు పట్ల ప్రజలు సంతోషంగా ఉన్నారన్న సంకేతాలను రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా పంపించేందుకు అవకాశం ఉందని ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు చాలా మంది నేతలు పోటీ పడడం సంతోషకరమేనని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచి సాంప్రదాయమేనని ఆయన తెలిపారు. అయితే అభ్యర్థి ఎంపిక మన చేతిలో లేదని, దీనిని అధిష్టానమే చూసుకుంటుందన్నారు. ఎంత మంది పోటీకి ఉత్సాహపడినా, అభ్యర్థి ఖరారైన తర్వాత మాత్రం అందరూ సమిష్టిగా పని చేసి అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన సూచించారు. టిక్కెట్ రాలేదని ఎవరూ నిరుత్సాహపడరాదని, వారి సేవలను పార్టీ నాయకత్వం మరో రూపంలో వినియోగించుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఇంకా ఈ సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్ జి. విజయలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, కార్పోరేషన్ల చైర్మన్లు బెల్లయ్య నాయక్, శోభా రాణి, వివిధ డివిజన్లకు ఇన్‌ఛార్జిలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న కార్పోరేషన్ల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి కాలేజీలు

# నిరవధిక బంద్

**(మొదటి పేజి తరువాయి)**
విద్యార్థులెవరూ కాలేజీలకు రావొద్దంటూ కోరుతున్నది. ఆదివారం హైదరాబాద్‌లో ఎఫఏటీహెచ్ఐ అత్యవసర జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మీడియాతో ఎఫ్ఏటీహెచ్ఐ చైర్మెన్ నిమ్మటూరి రమేష్‌బాబు మాట్లాడుతూ సోమవారం నుంచి కాలేజీలను నిరవధికంగా మూసేయాలని నిర్ణయించామని చెప్పారు. అటెండర్లు, స్వీపర్లు, ఫ్యాకల్టీ, యాజమాన్యాలు ఎవరూ రారనీ, కాలేజీలకు తాళాలు వేస్తామని ప్రకటించారు. ఈనెల 21 నాటికి ఆర్థిక శాఖ టోకెన్లు ఇచ్చిన నిధులు రూ.1,500 కోట్ల నుంచి రూ.1,800 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఏడాది కింద టోకెన్లు ఇచ్చిందన్నారు. వచ్చేనెల 31 నాటికి ఫీజు బకాయిల్లో సగం, మిగిలిన సగం డిసెంబర్ 31 నాటికి చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నుంచి మార్చి 31 నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను చెల్లించాలని డిమాండ్ చేశారు. రెండు విడతలు లేదా మూడు విడతల్లో ఫీజులను చెల్లిస్తామంటూ ఉత్తర్వులను జారీ చేయాలని కోరారు. ఇతర విషయాల్లో ప్రభుత్వానికి యాజమాన్యాలు సహకరిస్తాయని అన్నారు. పాత బకాయిలు ఈ ప్రభుత్వానికి సంబంధం లేదనడం సరైంది కాదన్నారు. కాంట్రాక్టర్లు బెదిరించి డబ్బులు తీసుకెళ్లారని గుర్తు చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు కేటాయిస్తున్నారని వివరించారు. కాలేజీ యాజమాన్యాలు ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టకుండా ఇంతకాలం ఓపిక పట్టామని అన్నారు. ఈనెల 23 లేదా 24న హైదరాబాద్‌లో లక్ష మంది విద్యార్థులతో భారీ బహిరంగసభను నిర్వహిస్తామని చెప్పారు. రకరకాల కారణాలతో ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయడం లేదన్నారు.

# సూపర్ విక్టరీ

**(మొదటి పేజి తరువాయి)**
పాకిస్థాన్ కెప్టెన్ బ్యాటింగ్ ఎంచుకున్నాడు. అయితే, వారి నిర్ణయం బెడిసికొట్టింది. ఆరంభం నుంచే భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి పాక్ బ్యాటింగ్ లైనప్‌ను కుప్పకూల్చారు. ముఖ్యంగా స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్ (3/18), అక్షర్ పటేల్ (2/18) తమ మాయాజాలంతో పాక్ మిడిల్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. వీరితో పాటు జస్‌ప్రీత్ బుమ్రా కూడా రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. ఒక దశలో పాకిస్థాన్ 100 పరుగులు చేయడం కూడా కష్టమే అనిపించింది. చివర్లో షాహీన్ అఫ్రిది కేవలం 16 బంతుల్లో 4 సిక్సర్లతో 33 పరుగులు చేయడంతో పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 127 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేయగలిగింది.
అనంతరం 128 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఓపెనర్లు అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ మెరుపు ఆరంభాన్ని ఇచ్చారు. అభిషేక్ శర్మ కేవలం 13 బంతుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 31 పరుగులు చేసి పాక్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. మధ్యలో కొన్ని వికెట్లు కోల్పోయినప్పటికీ, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (47 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. తిలక్ వర్మ (31) అతనికి చక్కటి సహకారం అందించాడు. చివరకు భారత్ 15.5 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయి 131 పరుగులు చేసి, మరో 25 బంతులు మిగిలి ఉండగానే సునాయాస విజయాన్ని నమోదు చేసింది. ఈ గెలుపుతో టోర్నీలో టీమిండియా ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది.

# బెగ్గర్ హోమ్‌లు జైళ్లలా ఉండరాదు

**బిచ్చగాళ్ల వసతి గృహాలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు**

దేశవ్యాప్తంగా ఉన్న యాచకుల వసతి గృహాలు (బెగ్గర్ హోమ్‌లు) శిక్షా కేంద్రాలుగా కాకుండా, గౌరవప్రదమైన పునరావాస కేంద్రాలుగా మారాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇవి జైళ్లను తలపించేలా ఉండకూడదని, నివాసితుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లితే అది రాజ్యాంగ ఉల్లంఘనే అవుతుందని తేల్చిచెప్పింది. ఢిల్లీలోని లంపూర్ బెగ్గర్ హోమ్‌లో కలుషిత నీటి కారణంగా నివాసితులు మరణించిన ఘటనపై విచారణ జరిపిన జస్టిస్ జె.బి. పార్దీవాలా, జస్టిస్ ఆర్. మహాదేవన్‌లతో కూడిన ధర్మాసనం ఈ చారిత్రక ఆదేశాలు జారీ చేసింది.
"బెగ్గర్ హోమ్‌ల పాత్ర శిక్షించేలా కాకుండా, బాధితులను కోలుకునేలా చేసి, వారిలో నైపుణ్యాలు పెంచి, తిరిగి సమాజంలో కలిసేలా చేసేదిగా ఉండాలి. 'హోమ్' (ఇల్లు) అనే పదానికే భద్రత, గౌరవం, సంరక్షణ అనే అర్థాలున్నాయి" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అధిక జనాభా, అపరిశుభ్రత, వైద్య సదుపాయాల లేమి వంటి పరిస్థితులు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కును కాలరాయడమేనని కోర్టు పేర్కొంది. పేదరికాన్ని నేరంగా చూసే వలసవాద చట్టాల వారసత్వాన్ని విడిచిపెట్టి, సామాజిక న్యాయం అందించే ప్రదేశాలుగా ఈ హోమ్‌లను మార్చాలని సూచించింది.

# మంత్రి నారా లోకేశ్ పుత్రోత్సాహం...

**లండన్ లో 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' పురస్కారం అందుకున్న దేవాన్ష్**

ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తనయుడు నారా దేవాన్ష్ (10) అంతర్జాతీయ వేదికపై అరుదైన ఘనత సాధించాడు. చదరంగంలో అద్భుత ప్రతిభ కనబరిచి నెలకొల్పిన ప్రపంచ రికార్డుకు గాను, లండన్‌లోని చారిత్రాత్మక వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో శనివారం జరిగిన కార్యక్రమంలో ప్రతిష్ఠాత్మక 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' పురస్కారాన్ని అందుకున్నాడు. ఈ కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ స్వయంగా హాజరై, కుమారుడి విజయాన్ని చూసి మురిసిపోయారు.
వివరాల్లోకి వెళితే, గత ఏడాది జరిగిన 'చెక్ మేట్ మారథాన్' పోటీలో దేవాన్ష్ అసాధారణ ప్రతిభ కనబరిచాడు. ప్రఖ్యాత చెస్ గ్రాండ్‌మాస్టర్ లాస్లో పోల్గార్ రచించిన "5334 ప్రాబ్లమ్స్, కాంబినేషన్స్, అండ్ గేమ్స్" పుస్తకం నుంచి తీసుకున్న 175 క్లిష్టమైన చెక్‌మేట్ పజిల్స్‌ను అత్యంత వేగంగా పరిష్కరించి 'ఫాస్టెస్ట్ చెక్‌మేట్ సాల్వర్'గా ప్రపంచ రికార్డు సృష్టించాడు. సులభం నుంచి అత్యంత కఠినంగా మారే ఈ పజిల్స్‌ను పరిమిత సమయంలో పరిష్కరించడం ద్వారా దేవాన్ష్ తన వేగాన్ని, మేధాశక్తిని ప్రపంచానికి చాటాడు. ఈ అద్భుతమైన రికార్డును గుర్తించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ, తాజాగా దేవాన్ష్‌ను పురస్కారంతో సత్కరించింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ, "ఈ రోజు వెస్ట్‌మినిస్టర్ హాల్‌లో దేవాన్ష్ ఈ గౌరవాన్ని అందుకోవడం నిజంగా చాలా ప్రత్యేకమైన సందర్భం. పదేళ్ల వయసులోనే ముందుచూపుతో ఆలోచించడం, ఒత్తిడిలో ప్రశాంతంగా ఉండటం, ఆట పట్ల పూర్తి అంకితభావంతో ఉండటం అతని విజయాన్ని మరింత ప్రత్యేకం చేశాయి. ఒక తండ్రిగా, అతను గంటల తరబడి చేసిన సాధనను నేను కళ్లారా చూశాను. అతని కష్టానికి దక్కిన నిజమైన ప్రతిఫలం ఈ గుర్తింపు. మేమందరం అతని గురించి చాలా గర్వపడుతున్నాం" అని తెలిపారు. తల్లిదండ్రులు నారా బ్రాహ్మణి, నారా లోకేశ్ ల ప్రోత్సాహం, కోచ్ కె. రాజశేఖర్ రెడ్డి మార్గదర్శకత్వంలో దేవాన్ష్ నెలల తరబడి ఏకాగ్రతతో సాధన చేసి ఈ ఘనతను సాధించాడు. ఈ రికార్డుతో పాటు, గతంలో మరో రెండు ప్రపంచ రికార్డులను కూడా దేవాన్ష్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఏడు డిస్క్‌ల 'టవర్ ఆఫ్ హనోయి' పజిల్‌ను కేవలం 1 నిమిషం 43 సెకన్లలో పూర్తి చేయడం, అలాగే 9 చెస్ బోర్డులను 32 పావులతో కేవలం 5 నిమిషాల్లో సరిగ్గా అమర్చడం ద్వారా కూడా రికార్డులు నెలకొల్పాడు. దేవాన్ష్ విజయం అతని కుటుంబానికే కాకుండా, ప్రపంచ చెస్ రంగంలో ఎదుగుతున్న భారత కీర్తికి నిదర్శనంగా నిలిచింది.

# 200 రోజులు గడిచినా మృతదేహాలువెలికితీయరా?..

**(మొదటి పేజి తరువాయి)**
"అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం 200 రోజులు గడిచినా ఆరుగురు బాధితుల మృతదేహాలను కూడా వెలికితీయలేకపోయింది. వారి కుటుంబాలకు ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం అందించలేదు" అని కేటీఆర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఆయన తీవ్ర విమర్శలు చేశారు. "కాళేశ్వరం ప్రాజెక్టులో చిన్న సమస్యలకే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందాన్ని పంపి హడావుడి చేసిన బీజేపీ.. ఎస్ఎల్‌బీసీ ఘటనపై ఎందుకు స్పందించడం లేదు? ఎందుకు ఎలాంటి దర్యాప్తు బృందాన్ని పంపలేదు? తెలంగాణలో కాంగ్రెస్ (ఛోటే భాయ్)ను బీజేపీ (బడే భాయ్) ఎందుకు కాపాడుతోంది? వీరి మధ్య ఉన్న ఈ అపవిత్ర బంధం ఏమిటి?" అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.
తాము అధికారంలోకి వచ్చిన వెంటనే బాధితులకు న్యాయం చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. "మేం అధికారంలోకి వచ్చిన రోజున ఆ ఆరు కుటుంబాలకు న్యాయం జరిగేలా చూస్తాం. ఆరుగురు కార్మికులను సజీవ సమాధి చేసిన వారు తగిన మూల్యం చెల్లించుకునేలా చేస్తాం. కాంగ్రెస్ నాశనం చేసిన ప్రతిదానికీ సమాధానాలు రాబడతాం" అని స్పష్టం చేశారు.
ఈ ఏడాది ఫిబ్రవరి 22న ఎస్ఎల్‌బీసీ సొరంగం పైకప్పులోని కొంత భాగం కూలిపోవడంతో 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన జరిగినప్పుడు టన్నెల్ బోరింగ్ మెషీన్ (టీబీఎం) సహాయంతో దాదాపు 50 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ప్రమాదం జరిగిన 14 కిలోమీటర్ల లోపల ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. గాలింపు చర్యల అనంతరం పంజాబ్‌కు చెందిన టీబీఎం ఆపరేటర్ గుర్ ప్రీత్ సింగ్ మృతదేహాన్ని మార్చి 9న, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్ట్ మేనేజర్ మనోజ్ కుమార్ మృతదేహాన్ని మార్చి 25న వెలికితీశారు. కాగా, శ్రీనివాస్ (ఉత్తర ప్రదేశ్), సన్నీ సింగ్ (జమ్మూ కాశ్మీర్) సహా జార?ండ్‌కు చెందిన సందీప్ సాహు, జెగ్తా జెస్, సంతోష్ సాహు, అనూజ్ సాహు మృతదేహాలు ఇంకా లభ్యం కాలేదు.

ప్రజా రిపబ్లిక్
సోమవారం15 సెప్టెంబర్ 2025

# సమస్యల వలయం లో ఇంద్రానగర్

## పట్టించుకోని నాయకులు - ఎన్నికల సమయంలోనే కాలనీ వాసులు గుర్తుకువస్తరా!

### ఉపాధి కల్పించండి - నర్సింలు



మండల కేంద్రంలో చిన్న తరహా పరిశ్రమ లు ఏర్పాటు చేసి కార్మికులకు ఉపాధి అందించాలి. ఇంద్రానగర్ వాసులు ముఖ్యంగా కార్మికులు ఉపాధి లేక హైదరాబాద్, బెంగళూరు వలసలు పోతున్నారు చిన్న తరహా పరిశ్రమ లు ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తే ఉపాధి తో పాటు వలసలను ఆపవచ్చును.

### వీధి కుక్కలను పట్టుకు వెళ్ళండి - ఫ్రూట్ అహ్మద్



కాలనీ లో విపరీతంగా సంచరిస్తున్న వీధి కుక్కల వల్ల వారం రోజుల క్రితం మా భార్య తో పాటు మరో 4 గురికి వీధి కుక్కలు కాటు వేశాయి. వీధి కుక్కల వల్ల అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాం చిన్నపిల్లలు కు వీధి కుక్కల వల్ల చాలా ప్రమాదం పొంచి ఉంది. గ్రామ పంచాయితీ అధికారులు వీధి కుక్కలను పట్టుకొని షెల్టర్లకు తీసుకు వెళ్ళాలి

### సంవత్సరానికి ఒకసారి కూడా వీధి దీపాలు వెయ్యరు - పూజారి బసప్ప



ఇంద్రనగర్ కాలనిలో వీధి దీపాలు లేక రాత్రి సమయం లో అనేక ఇబ్బంది లకు గురి అవుతున్నాం గ్రామ పంచాయతీ వారు వీధి దీపాలను సంవత్సరానికి ఒకసారి అయిన వేయరు. కనీసం ఫోన్లు చేసిన కూడా పంచాయితీ సెక్రటరీ స్పందించరు.

**బషీరాబాద్ సెప్టెంబర్ 14 ( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ మండల కేంద్రం ఎమ్మార్వో, ఎంపిడివో కార్యాలయం కి కూత పెట్టు దూరంలోనే అనుకోని ఉన్న ఇంద్రానగర్ కాలనీ సమస్య ల వలయం లో మునిగి ఉంది. వీధి దీపాలు లేక చీకట్లో ప్రజలు బ్రతుకు వెలదీస్తున్నారు. సంవత్సరాలు నుండి వెలగని దీపాలు దర్శనం ఇస్తున్నాయి. నెలకు ఒకసారి అయిన మురికి కాలువలు శుభ్రం చేయక దోమలతో అల్లాడుతున్నారు. పాముల సంచారం, వీధి కుక్కల కాట్లతో రోడ్ల పైకి రావలంటే భయం తో వనికి పోతున్నారు. ఇంద్రనగర్ ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేక పాఠశాలలోనికి అనేక సమయాలు పాముల సంచారం తో భయం భయం తో విద్యార్థులు, ఉపాధ్యాయులు చదువులను కొనసాగిస్తున్నారు.

### పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించండి -యాదు




ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ గోడ లేక పాములు పాఠశాల లోకి వస్తున్నాయి. పాఠశాల లోపలి వరకు పందులు, కుక్కలు వస్తూ విద్యార్థులకు అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. గతం లోను పాఠశాల ప్రహరీ కోసం జడ్పి చైర్మన్ సునీత మేడం కు, ఎమ్మెల్యే కు వినతులు ఇవ్వడం జరిగింది కానీ ప్రహరీ గోడ కొరకు నిధులు రాలేదు. పాఠశాలకు ప్రహరీ నిర్మించి విద్యార్థుల సమస్యలు తీర్చాలి.

# చెన్నూర్ ఫోటో - వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14. (ప్రజా రిపబ్లిక్ న్యూస్) :**





చెన్నూరు ఫోటో- వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించరు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మంచిర్యాల జిల్లా అధ్యక్షులు అప్పాసు రామన్న, విచ్చేసి ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్ర పటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని నిర్వహించరు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ కు ఐడి కార్డ్స్ పంపని చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం, ఫోటోటెక్ %డ% ఎడిట్ పాయింట్ సంయుక్తంగా ఈనెల 19, 20, 21 తేదీ లలో నిర్వహించే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మండల అధ్యక్షులు దుర్గం ప్రమోద్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్, కోశాధికారి అంజి, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరవేణి శ్వాస తిరుపతి, జిల్లా నాయకులు, మండల ఫోటోగ్రాఫర్స్, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటం అందజేత



**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని ఏకలవ్య నగర్ లోని శ్రీ సత్య సాయి మందిరం నిర్మాణానికి 22 గుంటల భూ దాత అదే స్థలములో భగవాన్ శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ కోరుట్ల స్థాపించిన సత్యసాయి భక్తుడు ఫౌండర్ ప్రెసిడెంట్ వేముల మాణిక్యం ఆయన వారి సతీమణి శ్రీమతి వేముల లక్ష్మి బాయితో కలిసి "ఇంటింటా సాయి ప్రతి ఇంటా సాయి"అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కొంతం రాజంను కలసి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా చిత్రపటాన్ని ఇచ్చి, సత్య సాయి బోధనలను ప్రచారం చేయటం సత్య సాయి భక్తులకు ప్రేరణ కలిగిస్తుందని తెలిపారు.

# లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం

**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**




తాండూరు ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులను లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ సన్మానించి సత్కరించింది. ఆదివారం లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ జిల్లా 320ఏ ఉపాధ్యాయ దినోత్సవ శిక్షక్ వందన కార్యక్రమాన్ని మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో అన్నపూర్ణ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా క్లబ్ గవర్నర్ డాక్టర్ జి మహేందర్ కుమార్ రెడ్డి, విశిష్ట అతిథి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై ఉపాధ్యాయులను సన్మానించి, సత్కరించారు.ఈ క్రమంలో తాండూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణు బసప్ప ఆధ్వర్యంలో తాండూరు ప్రాంతానికి చెందినఉపాధ్యాయులు బి వెంకట్ రెడ్డి (ఎస్ఎ), పెద్దేముల్ మండలానికి చెందిన వి. సత్యం (ఎస్ఎ), ఆలగే శ్రీనివాస్ (ఎస్ఎ),విజయ్ కుమార్ (బిబిడి),టీ. కృష్ణయ్య లను ముఖ్య అతిథులు సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..సమాజాన్ని భవిష్యత్తును నడిపించే శక్తి ఉపాధ్యాయులకు మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాండూరు క్లబ్ కోశాధికారి గౌరీశంకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# అసంపూర్తి దశలో కూరగాయల మార్కెట్..

**మందుబాబులకు అడ్డగా మారిన మినీ కూరగాయల మార్కెట్**

**టి ఆర్ ఎస్ హయాంలో పూర్తిగా కానీ మినీ కూరగాయల మార్కెట్ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోని పూర్తి చేయాలని కూరగాయల విక్రయదారులు డిమాండ్**

**రోడ్లపైనే కూరగాయల విక్రయాలు వాహనదారులకు తప్పని ఇబ్బందులు పట్టించుకోని అధికారులు**









**మెట్ పల్లి, సెప్టెంబర్ 14, రిపబ్లిక్ న్యూస్:-**మెట్ పల్లి పట్టణం లో కూరగాయలు అమ్ముకుంటున్న రైతుల పరిస్థితి అధ్వానంగా మారింది. ఇరుకు రోడ్లపైనే సంత... ఒకవైపు వాహనాల రాకపోకలు.. మరోవైపు ఇరుకుగా ఉన్న దారిపైనే కూరగాయల విక్రయాలు. దీంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను తొలిగించేందుకు మార్కెట్ నిర్మించేందుకు నిధులు కేటాయించినప్పటికీ పనులు ఆగిపోవడంవల్ల పిచ్చి మొక్కలు పెరిగి రాత్రి అయిందంటే చాలు మందు బాబులకు అడ్డగా మారింది. గతంలో కూరగాయల వ్యాపారం పట్టణంలోకి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కొనసాగేది. సరైన స్థలం లేకపోవడంతో వ్యాపారులతో పాటు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీంతో అధికారులు ప్రత్యేకంగా రైతుబజార్ నిర్మించి వ్యాపారులకు దుకాణాలను అలాట్ చేశారు. అయితే ఇందులో వ్యాపారం మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది.ప్రత్యేక స్థలాలు ఉన్న, మార్కెట్ పనులు పూర్తి కాకపోవడం వల్ల షెడ్లు లేక రోడ్లకు ఇరువైపులా తాత్కాలిక డేరాలు వేసుకొని విక్రయాలు జరుపుకుంటున్నారు. వ్యాపారం నుంచి పన్ను వసూలు చేస్తున్న కనీసం తాగునీరు మరుగుదొడ్లు మూత్రశాలలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా సరైన వసతులు కల్పించాలని కూరగాయల విక్రయదారులు డిమాండ్ చేస్తున్నారు మున్సిపల్ అధికారుల తో ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని వ్యాపారులు వాపోతున్నారు. ఎండాకాలంలో ఎండకు ఎండుతూ, వర్షాకాలంలో రోడ్లపై నీళ్లు చేరడంతో కూరగాయలు నీటిలో కొట్టుకపోయి నానా ఇబ్బందులకు గురవుతున్నామని మా బాధలు చెప్పలేనివని రైతులు అధికారులపై మండిపడుతున్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో సంతకు తీసుకు వచ్చిన సరుకులు పూర్తిగా వర్షంలో తడిసిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వంలో కొందరు నాయకులు అధికారుల స్వార్థంతో ఉన్న పాత మార్కెట్ ని మొత్తం తీసేసి ఇప్పుడు ఉండడానికి కనీసం నీడ కూడా లేకుండా పోయిందని రోడ్డుపైన కూరగాయలు అమ్ముకుంటూ నాన్న అవస్థలు పడుతున్నాము అని రైతులు బోరుమని విలపిస్తున్నారు. గత ప్రభుత్వంలో మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ఉన్నప్పుడు టి ఆర్ ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు రూ 6.50 కోట్లు తో మార్కెట్ యార్డ్ కడతామని గతంలో శిలాఫలకం శంకుస్థాపన కూడా చేశారు. ఇంతవరకు దాని పట్టించుకున్న నాధుడే లేదు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రైతులకు నీడ కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

## బాధిత కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన

# తలమడుగు మండల మాల సంక్షేమ శాఖ సంఘం .

**సుంకిడి 14 సెప్టెంబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సుంకిడి గ్రామంలో ఆగస్టు 7 వ తేదీన దాసరి.ప్రశాంత్ మరణించిన సందర్భంగా అత్యంత పేద కుటుంబమైన దాసరి. ప్రశాంత్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని ఉద్దేశంతో మాల సంక్షేమ సంఘం తలమడుగు మండల శాఖ ఆధ్వర్యంలో దాతల ద్వారా సేకరించిన విరాళాలు 10,000 పదివేల రూపాయలను మరణించిన దాసరి. ప్రశాంత్ కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది.ఈ కుటుంబంలో ఉమ్మడి ఆస్తి అయినటువంటి భూమి 7 ఎకరాలకు సంబంధించి భూమి పంచి ఇవ్వని కారణంగా మానసిక క్షోభకు గురైన ప్రశాంత్ యొక్క పెద్ద నాన్న దాసరి.పెద్దలింగన్న



ఆస్తి పంచి ఇవ్వని కారణంగా దాసరి. ప్రశాంత్ ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఆత్మహత్యకు ప్రధాన కారకులుగా వారి పెదనాన్న దాసరి. పెదలింగనని ఎస్పీకి కలెక్టర్ కు మరి మండల రెవెన్యూ అధికారికి ఫిర్యాదు చేయడమైనది కాని ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు కాబట్టి అధికారులు వెంటనే స్పందించి దాసరి ప్రశాంత్ కుటుంబానికి సంబంధించిన మూడున్నర ఎకరాల భూమిని పంచి ఇవ్వడానికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడమైనది ఈ కార్యక్రమంలో తలమడుగు మండల అధ్యక్షుడు గూకుంటి.క్రాంతికుమార్, ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్, కోశాధికారి మగ్గిడి ప్రకాష్, గడుగు.పోచ్చన్న, నర్సింలు, మాజీ అధ్యక్షులు అల్లూరి.భూమన్న, మండల సభ్యులు ఆయా గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులు దేవన్న, శ్రీనివాస్, ప్రవీణ్ ,లింగన్న, ప్రభాకర్ ,రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ నర్సింలు,రాజనాల కృష్ణ, మరియు సుంకిడి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జువ్వాడి నర్సింగరావును సత్కరించిన నాయకపోడ్ సంఘ సభ్యులు

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని 17 వార్డు గంగంపేటలోని ఆదివాసీ నాయకపోడ్ సంఘ భవన అభివృధి కొరకు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణారావులు 03 లక్షల రూపాయల స్పెషల్ ఫండ్ మంజూరు చేయించారు. అట్టి పనులు పూర్తి కాగా సంఘ సభ్యులు ఆదివారం వారిని ఆహ్వానించి, 03 లక్షల స్పెషల్ ఫండ్ ద్వారా సంఘ భవన అభివృద్ధికి తోడ్పాటు అందించినందుకు కృతజ్ఞతగా జువ్వాడి నర్సింగ్ రావు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ చైర్మన్ అన్నం లావణ్య అనీల్, 17 వార్డు మాజీ కౌన్సిలర్ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సోగ్రబి, అక్బర్, ఆలయ చైర్మన్ పిట్టల నరేశ్ లను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆదివాసీ నాయకపోడ్ సంఘ



సభ్యులు మాట్లాడుతూ తమ సంఘ అభివృద్ధికి అడగగానే 03 లక్షల స్పెషల్ ఫండ్ పెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మా సంఘ సభ్యులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాల్సిందిగా కోరగా, సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగరావు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కచ్చితంగా ఇస్తామని, ఇంకా సంఘ భవనానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాలు తెరాస నాయకులు వారు అభివృద్ధి చెందారు తప్ప, ప్రజల ఇబ్బందులు పట్టించుకోలేదని, గతంలో 17 వార్డులో రత్నాకర్ రావు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు సోగ్రబి కౌన్సిలర్ గా ఉండి ఈ ప్రాంతంలో రోడ్ లు, కరెంట్ బోర్లు నల్లాలు, డ్రైనేజ్ లు వంటి అభివృద్ధి తప్ప, ఇక్కడ తెరాస పాలనలో అభివృద్ధి శూన్యం అని అన్నారు. మీరు చెప్పిన ప్రతి పనిని పూర్తి చేసే బాధ్యత నాది అని జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు

**ఆగిపోయిన మిషన్ భగీరథ అన్నిటి సరఫరా**

**ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు**

**పట్టించుకోని ప్రభుత్వ అధికారులు**

**యాలాల సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** యాలాల మండల కేంద్రం తో పాటు పలు గ్రామలలో నీటి ఇబ్బంది తీవ్రతరంగా అయ్యింది.గ్రామ పంచాయతీ లలో మిషన్ భగీరథ త్రాగు నీరు రాకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా గత నాలుగు రోజులుగా త్రాగు నీరు సరఫరా కాకపోవడం వల్ల ప్రజలు నీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రత్యామ్నయం లేకపోవడం చేత మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల కేంద్రానికి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నా గాని అవి పూర్తిగా




సరిపోవటం లేదు. మండల కేంద్రం లో కొన్ని కాలనీ లకు మాత్రమే బోర్లు ఉన్నాయి. కానీ ఎక్కువ శాతం కాలనీ లలో నీటి సరఫరాకు ఎటువంటి సౌకర్యం లేక పోవడం చేత అనేక ఇబ్బందులు పడవలసి వస్తుంది అని కాలనీ ప్రజలు వాపోతున్నారు. పాత వాటర్ ట్యాంకర్ కు గల మోటర్లను సరిచేసి త్రాగు నీటిని సరఫరా చేయాలని భగీరథ నీరు సరఫరా నెలలో వారం రోజులు పాటు నీటి సరఫరా కు అంతరాయం ఏర్పడుతుంది కావున పాత నీటి ట్యాంకర్ కు పాత బోర్లను సరిచేసి నీటి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. పై అధికారులకు ఫోన్ ద్వారా భగీరథ నీటి సరఫరా పై అడిగితే పై నుండి సరఫరా లేదనే సమాధానం గత రెండు సంవత్సరాలనుండి వినవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. కొంత మంది ట్రాక్టర్ ల ద్వారా డ్రమ్ములలో పొలాల నుండి నీటిని ఇంటికితీసుకుని వస్తున్నారు. ఇప్పటికైనా త్రాగు నీటి సరఫర అంతరాయం లేకుండా చూడాలని అధికారులను వేడుకుంటున్నారు.

# తిరుపతి మహిళా సాధికారతపై జాతీయ సమావేశం ఘనంగా ప్రారంభం









**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్14(రిపబ్లిక్ న్యూస్)** తిరుపతిలోని రాహుల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం లోక్‌సభ, శాసనసభల మహిళా ప్రజాప్రతి నిధుల మొదటి జాతీయ మహిళా సాధికారత సమావేశం ఘనంగా ప్రారంభమైంది. ఈ రెండు రోజుల సమావేశాన్ని లోక్‌సభ సెక్రటేరియట్ ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. "వికసిత్ భారత్‌కు మహిళల నాయకత్వం" అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతోంది. సమావేశంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ, రాష్ట్ర శాసనసభల మహిళా ప్రజాప్రతినిధులు, పార్లమెంటరీ కమిటీల సభ్యులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు. మహిళల సాధికారత, లింగ సమానత్వం, ప్రజాప్రతినిధులు ఎదుర్కొం టున్న సవాళ్లు, వారి పాత్ర వంటి అంశాలపై చర్చలు జరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య రాష్ట్ర ప్రభుత్వం తరపున సమావేశంలో పాల్గొన్నారు. సమాజంలో మహిళలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం, వారిని అభివృద్ధి ముఖ్యధారలో భాగస్వాము లను చేయడం వంటి అంశాలపై ఆమె దృష్టి సారించారు. ఈ సమావేశం సెప్టెంబర్ 15 వరకు కొనసాగుతుంది. మహిళా సాధికారతపై దేశవ్యాప్త చర్చలకు ఇది వేదికగా నిలిచి, భవిష్యత్ విధానాల రూపకల్పనకు మార్గదర్శకంగా ఉండనుంది.

# భద్రత-పరిశుభ్రతలో రాజీ లేదు : కలెక్టర్ లక్ష్మీశ

**ఆహార భద్రతా ప్రమాణాలు తప్పనిసరి**
**ప్రతి స్టాల్ ధరల పట్టిక ప్రదర్శన తప్పనిసరి**
**సూచిక బోర్డులు సక్రమంగా ఏర్పాటు చేయాలి**
**ప్రయాణికుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు**







**విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ పండిట్ నెహ్రూ బస్టాండులో ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మాట్లాడుతూ ప్రయాణికుల భద్రత, పరిశుభ్రతపై రాజీ ఉండదని స్పష్టం చేశారు. ఆహార పదార్థాల విక్రయశాలలు ఖచ్చితంగా ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలన్నారు. నియమాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ ప్లాట్‌ఫారంలు, తాగునీటి పాయింట్లు, మరుగుదొడ్లు పరిశీలించారు. డస్ట్ బిన్లు మార్చాలని, ఈగలు%-%దోమలు రాకుండా యాంటీ లార్వల్ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిరంతర పర్యవేక్షణతో ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందించాలన్నారు.

## ఘనంగా సిపిఎం పార్టీ పూర్వ ప్రధాన కార్యదర్శి
# సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)**
ఉమా కాలనీ సిపిఎం పార్టీ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం పూర్వ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఎం ఎన్టీఆర్ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వలన ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. ప్రధాని మోడీ పాలనలో నిరుద్యోగం, పేదరికం పెరిగిపోయాయి. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో, ప్రజల సమస్యలు పరిష్కరించ డంలో కేంద్రం విఫలమైంది. అలాగే, సీతారాం ఏచూరి ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైకి తెచ్చి, బిజెపి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటానికి దారితీశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నందిగామ కార్యదర్శి కె. గోపాల్, సయ్యద్ ఖాసీం, జి. గోపినాయక్, బి. లాజర్, మల్లయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, దాన, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్




**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** జోగులాంబ గద్వాల జిల్లాలో ఈ నెల 12,13,14 తేదీల్లో తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ వారిచే నిర్వహించబడిన థర్డ్ తెలంగాణ స్థాయి తైక్వాండో పోటీలలో కోరుట్ల, మెట్ పల్లి పట్టణాలకి చెందిన మాస్టర్ తైక్వాండో క్లబ్ ప్లేయర్స్ 22 మంది పాల్గొని, రాష్ట్రస్థాయిలో నాలుగు గోల్డ్ మెడల్స్, ఆరు సిల్వర్ మెడల్స్, ఏడు బ్రాంజ్ మెడల్ లు వివిధ వెయిట్ కేటగిరీలో, ఫైటింగ్ విభాగంలో, పూమ్సే విభాగంలో సాధించడం జరిగింది. ఇందులో ఆరుగురు ప్లేయర్స్ నవంబర్ 07,వ తేదీన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాయబరేలిలో జరిగే జాతీయ తైక్వాండో ఛాంపియన్షిప్ కు అర్హత సాధించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కురువ శ్రీహరి, ప్రెసిడెంట్ శ్రీనివాస్, ట్రెజరర్ జి. సంతోష్ కుమార్ లు ప్లేయర్స్ ను అభినందించారని మాస్టర్ తైక్వాండో క్లబ్ ఫౌండర్, నేషనల్ తైక్వాండో కోచ్ మాస్టర్ నావనంది రమేష్ తెలిపారు.

## స్త్రీ శక్తి పథకంపై మహిళల ఆనందం
## - కలెక్టర్ లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ మహిళా ప్రయాణికులతో ముచ్చటించారు. స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా అమలవు తోందని, మహిళల సాధికారత కు ఇది సరికొత్త ఉత్తేజమని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా 1100 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయాలని సూచించారు. విద్య, ఉద్యోగం, ఉపాధి అవకాశాలకు ఈ పథకం దోహదం చేస్తోందని కలెక్టర్ అన్నారు.

# నేడు ఎంఆర్ఓ కార్యాలయం ముందు ఎంఆర్పీఎస్ ధర్నా

### ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షులు కృష్ణ

**బషీరాబాద్ సెప్టెంబర్ 14( ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ ఎంఆర్ఓ కార్యాలయం ముందు నేడు ధర్నా నిర్వహిస్తునట్లు జిల్లా ఎంఆర్పీఎస్ ఉపాధ్యక్షులు కృష్ణ మాదిగ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పింఛన్లు పెంచాలనే డిమాండ్ చేస్తూ చేస్తున్న ధర్నాకు మండలం లోని అనేక గ్రామాల నుండి వృద్ధులు, వికలాంగులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ ఈ సందర్బంగా కోరారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

**కోరుట్ల టౌన్, సెప్టెంబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** కథలాపూర్ మండల పరిధిలోని దులూరు గ్రామ శివారు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న సయ్యద్ నజీర్ అనే వ్యక్తికి చెందిన టిప్పర్ ను పోలీసులు పట్టుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కథలపూర్ ఎస్సై నవీన్ కుమార్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణా చేస్తే సంబంధిత వాహనాలను సీజ్ చేసి, ఆయా వాహన యజమానులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు



# నందిగామలో వైసిపి అబద్ధాలు బట్టబయలు
## - కాసర్ల లక్ష్మీనారాయణ



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)** వైసిపి అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చే ప్రయత్నాలు నందిగామ ప్రజలను మభ్యపెట్ట లేవని స్పష్టం చేశారు. లేని 100 పడకల ఆసుపత్రి ఉందని, ఎప్పుడూ కొనుగోలు చేయని భూములపై శంకుస్థాప నలు చేశారనే మీ నాయకుల మాయమాటలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. నందిగామ మున్సిపాలిటీ నిధులను లేని కేంద్ర విశ్వవిద్యా లయం పేరుతో కాజేయడం, కమ్యూనిటీ పాలిటెక్నిక్ భవనం రిపేర్ల పేరుతో 15%-%20 లక్షలు వృథా చేయడం వంటి అవినీతి కృత్యాలను ప్రజలు మరువరని అన్నారు. లేని 100 పడకల ఆసుపత్రి భూముల రికార్డులు పరిశీలిస్తే వైసిపి అబద్ధాలు బయటపడతాయని కాసర్ల లక్ష్మీనారాయణ ఛాలెంజ్ చేశారు. అదే సమయంలో, నందిగామ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కృషితో కేవలం 15 నెలల్లోనే 100 పడకల ఆసుపత్రి శంకుస్థాపన జరిగిందని, త్వరలోనే సంవత్సరన్నరలో ఆ ఆసుపత్రి ప్రజలకు అంకితం కానుందని తెలిపారు.

## జగ్గయ్యపేటలో 5 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్
# చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) 5 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 2,66,704 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. కనపర్తి పెద్ద వీరయ్య (రూ. 1,00,000), బూతుకూరి శేఖవరెడ్డి (రూ. 50,180), గుండా లచ్చిరెడ్డి (రూ. 81,000), మందా చిట్టిబాబు (రూ. 15,000), గద్దల నాగరత్నం (రూ. 20,524) లబ్ధి పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరమని, ఇంకా సహాయం అవసరమున్న వారు ఎవరైనా నిస్సంకోచంగా సంప్రదించాలని సూచించారు.

## నందిగామ పట్టణంలో బీజేపీ నేతల
# ఆధ్వర్యంలో పాలాభిషేకం



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ రథం సెంటర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చిత్రపటాలకు బీజేపీ నేతలు పాలాభిషేకం నిర్వహించారు. జిఎస్టి 13% నుండి 5%కి తగ్గడంతో నిత్యావసర సరుకుల ధరలు తగ్గి సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగిందని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మునగంటి కామేశ్వరరావు, తొర్లికొండ సీతారామయ్య, బండారు కేదార్నాథ్ శర్మ, తుటారి కృష్ణ, ఊటుకురి వెంకట సత్యనారాయణ, మురుమూరి శివ, పులిపాటి లక్ష్మణరావు, దీవి రామాచారి, బాధర్ల ఆంజనేయులు, అన్నవరపు రమణ, పరసా వెంకటేశ్వర రావు, మహంకాళి కోటి, మల్లెల కృష్ణ, సురేంద్ర, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికీ హైజీన్ కిట్లు - కలెక్టర్
## డయేరియాపై ప్రత్యేక కరపత్రాలతో అవగాహన



**విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ రాజరాజేశ్వరి పేటలో డయేరియా నియంత్ర ణకు పటిష్ట చర్యలు తీసుకుం టున్నామని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఇంటింటికీ మినరల్ వాటర్‌తో పాటు హైజీన్ కిట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరికీ ప్రత్యేక కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఆసుపత్రులు, వైద్యశిబిరాల్లో మెరుగైన వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. "ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి. రోగలక్షణాలు ఉంటే వెంటనే చికిత్స పొందాలి" అని కలెక్టర్ సూచించారు. విజయవాడ అర్బన్ పరిధి లోనూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టామని చెప్పారు. ఏ సహాయం కావాలన్నా కలెక్టర్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ (91549 70454) ను సంప్రదించవచ్చని తెలిపారు.





## యంపి అరవింద్ పై అనుచిత వాఖ్యలు మానుకోవాలి




**మల్లాపూర్ సెప్టెంబరు 14(రిపబ్లిక్ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఒక మాట వచ్చినంక ఒక మాట మాట్లాడుతుందని షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తానని హామీ ఇచ్చి ధర్నాలు చేసింది మర్చిపోయి బిజెపి పైన ఎంపీ ధర్మపురి అరవింద్ పైన అబండాలు వేయడం బాధాకరం. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ చెరుకు రైతుల పక్షాన నిలబడతామని నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని హామీ ఇచ్చి చెప్పి రైతులను మోసం చేయడానికి ఇదో ఎత్తుగడలా భావిస్తున్నాము. షుగర్ ఫ్యాక్టరీ కి నిధులు కేటాయించామని పాలాభిషేకాలు చేసిన సంగతి మరిచిపోయి ఎంపీ అరవింద్ ధర్మపురి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం ఒకవేళ కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించకపోతే కేంద్రానికి అప్పజెప్పాలని ఒక లెటర్ ముఖ్యమంత్రి ద్వారా రాసిస్తే దేశంలో ఎన్నో షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించిన ఘనత బిజెపి పార్టీదేనని అదే మాట మా అరవిందన్న చెప్పినాడు, కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ తెరిపించని ఎడల కేంద్రానికి అప్పగించాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల కాంతయ్య చారి, కొత్త దామరాజు పల్లి బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఆదివాసీ తోటి జాతి కి నిదులు అందడం లేదని ప్రభుత్వం పై రాష్ట్ర కన్వీనర్ ఆత్రం కమల్ మనోహర్ ఆరోపణ



**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఆదివాసి తోటి జాతి పి వి టి సి హక్కులను కాల రాయకుండా ఖచ్చితంగా అమలు పరచాలి ఆదివాసి తోటి జాతీ రాష్ట్ర కో కన్వీనర్ కురుసంగా వేణు ఈరోజు కోరుట్లలో జరిగిన ఆదివాసి తోటి జాతి రాష్ట్ర కో కన్వీనర్ల ఆత్మీయ సంకల్ప మహాసభ కామ్రేడ్ సి ప్రభాకర్ స్మారక భవనం సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కన్వీనర్ ఆత్రం కమల్ మనోహర్ పాల్గొని మాట్లాడుతూ ఆదివాసి తోటి జాతి కి రావలసిన పివి టీజీ నిధులు సక్రమంగా ఈ జాతికి అందడం లేదని 18 జిల్లాల కోకన్వీనర్ల మహాసభలో ప్రసంగించారు దీనికి ముఖ్యంగా 18 జిల్లాల నుండి మైదాన ప్రాంతపు ఆదివాసి తోటి రాష్ట్ర కమిటీ నిర్మాణం విజయదశమి సెలవుల్లో ఉద్యమాల జిల్లా వరంగల్ జిల్లా నగరం నడి బొడ్డున నిర్వహించనున్నట్లు వారి పిలుపునిచ్చారు అనంతరం సభ నిర్వహణ అధ్యక్షులు కురిసింగ వేణు మాట్లాడుతూ ఎస్టీ ఎస్సీ సబ్ ప్లాన్ జిల్లాలో కమిటీల లో ఆదివాసి తోటి జాతికి ప్రాధాన్యత కల్పించేలా ఎస్సీ ఎస్టీ శాఖామంత్రి వడ్లూరి లక్ష్మణ్ గారికి నివేదిక అందజేయాలని మరియు ఆయా జిల్లాలో అన్ని జిల్లా కమిటీల నిర్మాణం పూర్తిగా చేయాలని తమ జాతిని ఉనికిని చాటుకున్నప్పుడే తమ హక్కులు అమలుఅవుతున్నాయని అవుతున్నాయని ఆదివాసి

## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలి

**- బాల్య వివాహాల రహిత ప్రపంచాన్ని రూపుదిద్దుదాం**

**- బాల్య వివాహాలు నిర్వహించమని ప్రతిజ్ఞ చేసిన పాస్టర్లు**

**- వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్**







**పెద్దేముల్, సెప్టెంబర్ 14(రిపబ్లిక్ న్యూస్):** బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వామ్యం కావాలని సాధన సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మంబాపూర్, తింసాన్‌పల్లి, నాగులపల్లి గ్రామాల్లోని చర్చిల్లో బాల్య వివాహాలు చేయమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా 39 దేశాల్లో బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో అత్యధికంగా బాల్యవివాహాలు నమోదు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలను రూపుమాపేందుకు చర్చి పాస్టర్లతో పాటుగా పురోహితులు, ఖాజీలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు సంపత్ కుమార్, గోపి, సంస్థ ప్రతినిధులు నర్సింహులు, గుమ్మడి రమేష్, రోజా తదితరులు పాల్గొన్నారు.

## బాలిక రక్షణకు సామూహిక కర్తవ్యమే మార్గం”

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ తుమ్మలపల్లి కాలాక్షేత్రంలో “ఒక ఆడపిల్లకు సురక్షితమైన అనుకూల వాతావరణం” అనే అంశంపై రాష్ట్ర స్థాయి భాగస్వాముల సంప్రదింపుల సమావేశం - 2025 జరిగింది. ఈ కార్యక్రమా నికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ థాకూర్, బాంబే హైకోర్టు జస్టిస్ రేవతి మోహితే దేరే, జస్టిస్ సుజాత, జస్టిస్ రావినాథ్ తిల్హారి, జస్టిస్ చల్ల గునరంజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జస్టిస్ ధీరజ్ సింగ్ థాకూర్ మాట్లాడుతూ %-% బాలికలను భారంగా కాకుండా ఆస్తిగా భావించాలి, బాల్య వివాహాలు, లైంగిక వేధింపులు వంటి సమస్యలు నిర్మూలించ డానికి చట్టాలు ఉన్నా వాటి అమలు బలోపేతం కావాలని పేర్కొన్నారు. జస్టిస్ రేవతి మోహితే దేరే మాట్లాడుతూ %-% బాలికలను రక్షించడమే కాకుండా విద్య, నైపుణ్యాలు, నాయకత్వ అవకాశాల ద్వారా సాధికారత కల్పించడం అత్యంత అవసరమన్నారు.జస్టిస్ రావినాథ్ తిల్హారి %-% బాలిక రక్షణ కేవలం కుటుంబం లేదా ప్రభుత్వ బాధ్యత కాదు, ఇది అందరి సామూహిక నైతిక కర్తవ్యమన్నారు. జస్టిస్ సుజాత %-% “ఆడపిల్ల లేని ప్రపంచం నీరు లేని ప్రపంచం వంటిది” అంటూ, బాలికలను గౌరవించడం, సమాన అవకాశాలు కల్పించడం ఇంటి నుండే ప్రారంభమవాలని అన్నారు.ఈ సమావేశంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు ఎన్జీవోలు, న్యాయాధికారులు, వివిధ విభాగాల ప్రతినిధులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# 4 దశాబ్దాలుగా మానవ సేవే మాధవ సేవ గా రోటరీ క్లబ్ సేవలు....

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్






**రాయికల్ పట్టణం, సెప్టెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగిని పెల్లి తిరుపతి గౌడ్ ఒక్క ప్రకటనలో తెలిపారు, పావని కంటి ఆసుపత్రి మరియు ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గానికి చెందిన నిరుపేదలు 22 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అనంతరం వారికి ఉచిత కంటి అద్దాలు,మందులు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ గా భావిస్తారోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థ గత 40ఏండ్లుగా అనేక స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తువస్తుంది.రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం ఆదర్శనీయం.నివారించే అందత్వం ప్రపంచంలో సగం భారత దేశం లో ఉంది.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రి కంటి శస్త్ర చికిత్స కోసం మైక్రో శస్త్ర చికిత్స మిషన్ ను ఏర్పాటు చేయటం జరిగింది,కంటి వైద్యులు కూడా ఉన్నారు ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు ఉపయోగించుకోవాలి.. రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని రాయికల్ జగిత్యాల లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నాం అనికార్యక్రమంలో రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ మంచాల కృష్ణ ,రోటరీ క్లబ్ సభ్యులు చారి,కొత్త ప్రతాప్,సిరిసిల్ల శ్రీనివాస్,,జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం,డా.వెంకటేశ్వర్ ,డా.ధీరజ్,డా.విజయ్, కరవత్తుల భూమన్న, ఎన్నాకులఅశోక్,మాజీ వైస్ ఎంపీపీ సురేందర్,కోలగని సత్యం,మాజీ సర్పంచ్ శ్రీనివాస్,మాజీ కో ఆప్షన్ సభ్యులు శ్రీనివాస్,పాలోజి సత్యం,శేఖర్,ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నడవలేని స్థితిలో కూడా కంటి ఆపరేషన్లు చేసి ప్రజలతో మన్ననలు పొందుతున్నాడు ఇది ఇలా ఉండగా నియోజకవర్గ ప్రజలు ఉచితంగా కంటి ఆపరేషన్ చేసుకోవచ్చని అద్దాలు. ఆపరేషన్ ఉచితంగానే చేస్తాడు అని రాయికల్ మార్కెట్ మాజీ డైరెక్టర్ జోగిని పెల్లి తిరుపతి గౌడ్ తెలిపారు

# రాయికల్ శివాలయములో దొంగలు

## హుండీ పగులకొట్టి 50వైలవరకు రూపాయలు దోపిడీ

**రాయికల్ పట్టణం,సెప్టెంబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ప్రఖ్యాత ప్రముఖ పుణ్యక్షేత్రమైన శివాలయంలో నిన్న రాత్రి దొంగలు పడి హుండీ పగులకొట్టి దాదాపు 50 వెలవరకు దోపిడి జరిగింది ఈ విషయంలో దొంగలు చాకచక్యంగా సీసీ కెమెరా ఉండగా వాటి ధ్వంసం చేసి ఈ దొంగతనానికి పాల్పడ్డారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు ఇదిలా ఉండగా రాయికల్ పట్టణ శివాలయం చెవుల మద్ది శివలింగం సొంతంగా నిర్మించినా శివలింగం మరణించిగా భక్తులు సేవలు చేస్తున్నారు ఎలగందుల రమేష్ సిటీ కేబుల్ ఆధ్వర్యంలో ప్రతినెల ఒక సభ్యుడు నేలకు వంద రూపాయలు జమ చేయాలనే నిర్ణయించి వాట్సాప్ లో గ్రూపులు క్రియేట్ చేసి 997 మంది భక్తులు ప్రతినెల






100 రూపాయలు జమచేస్తున్నారు ఆలయానికి అన్ని వసతులను సమకూర్చి పూజారిని నియమించి దేవుడు కి సేవ చేస్తున్నారు

ఈ దొంగతనం పట్ల రైతుల పట్టణ ప్రజలు తీవ్ర ద్రిగ్బ%శీ%ది కి గురయ్యారు పట్టణంలో వరుస దొంగతనాలతో మొన్న దొరికినా దొంగలతో ఊపిరి పీల్చుకున్నంతలోపే ఈ దొంగతనం జరగడం ప్రజలను విశ్వయం కు గురిచేసింది

# భక్తులతో పోటెత్తిన బోయకొండ

**భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈ.ఓ**

**చౌడేపల్లి సెప్టెంబర్ 14 రిపబ్లిక్ న్యూస్**
ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రప్రదేశ్ అటు కర్ణాటక,తమిళనాడు లనుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు.
అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరూ క్యూలైన్లో వెళ్ళి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు,అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను,అక్కడ గల సౌకర్యాలను,అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనే విషయాలపై,సిబ్బంది



భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు,కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్టు ద్వారానే తలనీలాలు సమర్పించాలనీ,ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు,కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది,అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని,తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు,ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా,ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రం లో సంప్రదించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం,సుధాకర్ రెడ్డి,మణి తదితరులు ఉన్నారు.



# 33,32,500/- విలువ చేయు 660కేజీల 20 ఎర్రచందనం స్వాధీనం









**( రిపబ్లిక్ న్యూస్) సెప్టెంబర్ : 14 పుంగనూరు**

పుంగనూరు మండలం సుగాలి మిట్ట సమీపంలోని నేతిగుట్టపల్లి ప్రాజెక్టు సమీపంలో ఈరోజు ఆదివారం రెండు గంటలకు ఇద్దరు వ్యక్తులు కర్ణాటక%ఖూ04వీణ%2849 కారుకు ముందు ద్విచక్ర వాహనంలో పైలెట్ చేసుకుంటూ వస్తుండగా కారు ఆగిపోవడంతో సర్దార్ ను పోలీసులు వెంబడించి పట్టుకోగా ఇంకో ముగ్గురు పారాయినట్లు,ఇతని వద్ద నుండి 33,32,500/- విలువ చేయు 660కేజీల 20 ఎర్రచందనం దుంగలు. మరియు మూడు లక్షలు విలువ చేయు ఇన్నోవా కారు స్వాధీనం చేసుకొని సర్దార్ ను విచారించగా ఇతనిపై తమిళనాడులో బియ్యం వ్యాపారం చేస్తుండగా ఫుడ్ సేఫ్టీ వారు కేసు నమోదు చేసి క్రిష్ణగిరి జైలుకు పంపినప్పుడు క్రిష్ణగిరికి చెందిన మణి వన్నన్ అలియాస్ కృష్ణ కూడా బియ్యం వ్యాపారం కేసులో జైలుకు వచ్చి పరిచయమయ్యాడని బియ్యం మిల్లు నందు సర్దార్ స్నేహితుని రవిని మరియు సయ్యద్ ఆరిఫ్,లను పరిచయం చేసి నలుగురు కలిసి ఆంధ్ర నుండి కర్ణాటక కు ఎర్రచందనం రవాణా చేసి డబ్బులు సంపాదించాలనుకుని నిన్నటి దినం నలుగురు తమిళనాడు నుండి ఆంధ్రప్రదేశ్ లోని రాజంపేట అడవి ప్రాంతంలో ఇనోవా కారుస్వాధీనం చేసుకొని సర్దార్ ను విచారించగా ఇతనిపై తమిళనాడులో బియ్యం వ్యాపారం చేస్తుండగా ఫుడ్ సేఫ్టీ వారు కేసు నమోదు చేసి క్రిష్ణగిరి జైలుకు పంపినప్పుడు క్రిష్ణగిరికి చెందిన మణి వన్నన్ అలియాస్ కృష్ణ కూడా బియ్యం వ్యాపారం కేసులో జైలుకు వచ్చి పరిచయమయ్యాడని బియ్యం మిల్లు నందు సర్దార్ స్నేహితుని రవిని మరియు సయ్యద్ ఆరిఫ్,లను పరిచయం చేసి నలుగురు కలిసి ఆంధ్ర నుండి కర్ణాటక కు ఎర్రచందనం రవాణా చేసి డబ్బులు సంపాదించాలనుకుని నిన్నటి దినం నలుగురు తమిళనాడు నుండి ఆంధ్రప్రదేశ్ లోని రాజంపేట అడవి ప్రాంతంలో ఇనోవా కారు నందు 20 ఎర్రచనం చందనం దుంగలను రవి అనే అతను లోడ్ వేయగా మణి వన్నన్ కారు నడుపుకొని వస్తునట్లు తెలిపాడని, నిందితుణ్ణి, స్వాదీన పరుచుకున్న ఎర్రచందనం దుంగలను, కారును కోర్టులో హాజరుపరచనున్నట్లు,పరారీలో ఉన్న నిందితులు ముగ్గురిని త్వరలో అరెస్టు చేస్తామని తెలిపిన పలమనేర్ డిఎస్పి ప్రభాకర్.

# అరకు నుంచి గంజాయి తరలిస్తున్న నిందితులు పట్టుకున్న కర్నూల్ పోలీసులు





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 14)** ఐదుగురిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్న కర్నూల్ నాల్గవ పట్టణ పోలీసులు బెంగళూరు టు కర్నూల్ హైవేలో పట్టుకున్న పోలీసుల కర్నూలు నగరంలో బళ్లారి చౌరస్తా డీమార్ట్ ముందర ఫ్లై ఓవర్ పైన సాయంత్రం 5 గంటలకు నమ్మకమైన సమాచారం మేరకు పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా టయోటా గ్లాంజా కారులో రహస్యంగా కారు డోర్ లో దాచి ఉంచిన గంజాయి ప్యాకెట్లు పట్టుకున్న కర్నూల్ ఫోర్త్ టౌన్ సిఐ విక్రమ్ సింహా కర్నూల్ నగర సమీపంలోని పంచలింగల గ్రామానికి చెందిన నరేంద్ర అలియాస్ నాని అనే వ్యక్తి గంజాయి తరలిస్తున్నట్లు కారులో అరకు ప్రాంతానికి వెళ్లి అక్కడ గంజాయి తీసుకొని కారు డోర్స్ లో ఇతర లోపల భాగాల్లో పెట్టుకొని కర్నూలుకు తరలిస్తున్నారు. ఇతనితోపాటు మరో నలుగురు యువకులు కారులో ఉన్నారు. వారంతా అరకు వెళ్లి ఒడిస్సా బార్డర్ నుంచి గంజాయి కొనుగోలు చేశారని చెక్ పోస్టుల తనిఖీలలో విషయం బయటపడకుండా చాలా జాగ్రత్తగా. కారులో కర్నూలు నగరానికి సుమారు 20 కేజీలు గంజాయి తీసుకువచ్చారు. వారిని పట్టుకున్న పోలీసులు విచారించి వారి నుంచి పూర్తి వివరాలు తీసుకొని విచారిస్తున్నారు.

# అనంత "నగరం దుర్వాసన"

## వ్యాధుల భయంతో స్థానికులు - చెత్త సేకరణ నిర్వహణలో యంత్రాంగం విఫలం




**అనంతపురం కార్పొరేషన్, సెప్టెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో చెత్త సేకరణ పై పర్యవేక్షణ కొరవడటంతో నగర ప్రధాన రహదారులు, వీధులు వ్యర్థాలతో నిండిపోయాయి. మురుగు కాల్వలు చెత్తతో పేరుకుని పోయాయి. వీటివల్ల ముంరుగు కాలువలు దుర్వాసన వెదజల్లుతున్నాయి. దీంతో నగరవాసులను జబ్బుల భయం వెంటాడుతోంది. నగరంలో చెత్త సేకరణ నిర్వహణ పూర్తిగా పడకేసింది. చెత్త సేకరణలో అధికారులు విఫలమయ్యారు.

### నగరం చెత్తవీదులుగా తయారైంది

ఇంటింటికి వచ్చి చెత్తను సేకరిస్తున్నప్పటికీ ప్రధాన రహదారుల ప్రక్కన చెత్త కుండీలు నిండిపోయినా కూడా తరలింపులో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.
పర్యవేక్షణ లోపించడం వలన కాలువలలో, చెత్తను కుండీల పరిసర ప్రదేశాలలో ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు పడేస్తున్నారు. కుండీల ప్రాంతాలలో చెత్తను పడేయడంతో నగర వాసులు జబ్బుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతున్నారు. అసలే వర్షాకాలం ఆపై సీజనల్ వ్యాధులు ప్రబలి రోగులతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి.

### మురుగు కాల్వలో చెత్త తీసి వదిలేశారు

మురుగు కాల్వలను శుభ్రం చేసి మట్టి తీసి ప్రధాన రహదారుల ప్రక్కనే వదిలేశారు. ఓవైపు చెత్తకుండీలు, మరోవైపు మురుగు కాల్వల మట్టితో విపరీతమైన దుర్వాసనను వస్తోంది. మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఈగలు, దోమలు విజృంభనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అధికారుల సమన్వయం కొరవడటంతో చెత్త సేకరణలో సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. కుండీలలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్నా కూడా కుండీలలోని చెత్త తొలగించకుండా వదిలేస్తున్నారు. ప్రతిరోజు చెత్త సేకరణ చేపట్టాల్సి ఉండగా .. రోజుల తరబడి చెత్త సేకరించకుండా వదిలేయడంతో చెత్తకుండీలు పేరకపోయి దుర్వాసన వస్తోంది. దీంతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ రోగాల బారిన పడుతున్నారు.

### స్వామి ఏమి పాలన .. ఇది తగునా

చెత్తకుండీలో నిండిపోయి దుర్వాసన వస్తున్న కూడా నగరంలో అధికారులు సిబ్బంది సమన్వయ లోపం వల్ల చెత్తకుండీలను తొలగించకుండా అలాగే వదిలేశారు.
రోజులు గడుస్తున్నా కూడా అలాగే వదిలేయడంతో దోమలు, ఈగలు ఇళ్లల్లోకి రావడంతో అందరూ అనారోగ్యం బారిన పడుతున్నారు. కుండీలు నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్న కూడా అధికారులు సిబ్బంది చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారే తప్ప దుర్వాసన వెదజల్లుతున్న కుండీలపై కాస్త కూస్తో కూడా బ్లీచింగ్ పౌడర్ వాటిపై చల్లిన పాపాన పోలేదు.కమిషనర్ పై ఏమి స్వామి నీ పాలన అంటూ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం విధులకు మాత్రమే పరిమితమై వేతనాల కోసం పనిచేస్తున్న అధికారులు సిబ్బందిపై నగర కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరారు.

**చెత్త కుండీలను శుభ్రం చేయండి**
**వాటి చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లండి**
**రోగాల బారిన పడకుండా నగర ప్రజలను కాపాడండి**

చెత్త కుండీలను శుభ్రం చేయక రోజులు గడుస్తున్న వాటిని పట్టించుకునే నాథుడే కరువయ్యారు. చెత్త కుండీలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతున్న కూడా వాటిపై బ్లీచింగ్ పౌడర్ చల్లే నాథుడే కంటికి కనిపించడు.
కానీ నగరపాలక సంస్థలో బ్లీచింగ్ పౌడర్ మూటల కొద్ది ఉన్నా కూడా ఉపయోగంలో వాటిని వాడారు.
కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసమే ఆ బ్లీచింగ్ పౌడర్ ఉపయోగపడుతుందేమో.. కానీ ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్న కూడా బ్లీచింగ్ పౌడర్ ను దుర్వాసన వచ్చే ప్రదేశాలలో చల్లరు. ప్రజలు రోగాలకు గుర్రైనా కూడా అధికారులు సిబ్బంది సైతం బాధ్యతగా వ్యవహరించరు.
ఎవరి విధులు వారు సక్రమంగా నిర్వర్తిస్తే నగరం సుందరీకరణ సులభతరం అవుతుంది. విధినిర్వహణలో అలసత్వం వహిస్తూ... వస్తున్నా కూడా, ఎవరు ఎవరి డ్యూటీ లను ఎవరు చేస్తున్నారో కూడా అర్థం కాని పరిస్థితి నగరపాలక సంస్థలో నెలకొంది. కానీ నగరంలో ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం పడకేసినా కూడా పట్టించుకునే నాథుడే లేదు. నగరవాసులు .. దుర్వాసనకు "గురికావాల్సిందే" నా – రోగాలకు"బలవ్వాల్సిందే" నా?.

### స్వామి ఏమి నీ పరిపాలన బాధ్యత వహించు

ఎంతమంది మేయర్లు మారినా,ఎంతమంది కమిషనర్లు మారినా... విధినిర్వహణలో అధికారుల సిబ్బంది తీరు మారదు. స్వచ్ఛ అనంతను అధికారులు సిబ్బంది కలిసి సచ్చేటట్లు చేశారనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇందుకు నిదర్శనమే... చెత్తకుండీల వ్యర్థాలు. మురుగు కాలువల మట్టి.... బాధ్యతగా వ్యవహరించండి స్వామి ... ప్రజలను రోగాల నుండి కాపాడారేమి స్వామి..

# కన్నీటి వీడ్కోలు..!



**తోపుదుర్తి భాస్కర్ రెడ్డి అంతిమ యాత్రకు అడుగడుగునా నీరాజనం..!**

**భారీగా తరలివచ్చిన అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు..!**

**కన్నీటి పర్యంతమైన కుటుంబ సభ్యులు..! -ముగిసిన అంత్యక్రియలు..!**





**అనంతపురం ప్రతినిధి, సెప్టెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టి సీనియర్ నాయకులు తోపుదుర్తి భాస్కర్ రెడ్డి భౌతికాకాయానికి ఆదివారం కన్నీటి వీడ్కోలు పలికారు. ఉదయం 8 గంటలకు అనంతపురం నగరంలోని రామచంద్రానగర్ ఇంటి వద్ద నుంచి ప్రారంభమైన అంతిమ యాత్రకు అడుగడుగునా నీరాజనం పలికారు. రుద్రంపేట, కట్టకిందపల్లి, యాలేరు, సనప, రంగంపేట మీదుగా 11 గంటలకు ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చేరుకుంది. గ్రామ గ్రామాన ప్రజలు ఘనంగానివాళి అర్పించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. తోపుదుర్తి భాస్కర్‌రెడ్డిని కడచూపు చూసిన కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. మధ్యాహ్నం 1.45 గంటలకు వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు ముగిశాయి. రాప్తాడు మాజి ఎమ్మెల్యే,నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, వైసిపి అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, ఉషశ్రీచరణ్, తోపుదుర్తి ఆత్మారామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ తలారి రంగయ్య, జెడ్పీ చైర్పర్సన్ బోయగిరిజమ్మ, తదితరులు పాల్గొన్నారు.





# "అంబారుపేటలో మొక్కుల చెల్లింపు కార్యక్రమంలో పాల్గొన్న డా. మొండితోక జగన్మోహనరావు"



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, సెప్టెంబర్14 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ మండలం అంబారుపేట గ్రామంలోని సత్యమ్మ తల్లి దేవస్థానంలో 20వ వార్డు ఇంచార్జి వైయస్సార్‌సీపీ నాయకుడు కర్రి రవీంద్ర మొక్కుల చెల్లింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డా. మొండితోక జగన్మోహనరావు పార్టీనందిగామ మండలం అంబారుపేట గ్రామంలోని సత్యమ్మ తల్లి దేవస్థానంలో 20వ వార్డు ఇంచార్జి వైయస్సార్‌సీపీ నాయకుడు కర్రి రవీంద్ర గారి మొక్కుల చెల్లింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డా.మొండితోక జగన్మోహన రావు పార్టీ నాయకులతో కలిసి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# నంద్యాల జిల్లా కొత్త ఎస్పీగా సునీల్ షెరాన్ బాధ్యతలు స్వీకారం




**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల జిల్లాకు కొత్త జిల్లా ఎస్పీగా 2019 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సునీల్ షెరాన్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. సునీల్ షెరాన్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, చట్టవ్యవస్థ బలోపేతం, ప్రజా భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపశమనం ఉండదని, అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నంద్యాల జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలకు ఎటువంటి ఊరట ఉండదు.మట్కా, గుట్కా, అక్రమ రవాణా, చీటి ఫండ్ వంటి దందాలపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. మహిళలు, బాలల భద్రతకు ప్రత్యేక దృష్టి నిర్వహిస్తామన్నారు. పోలీసు వ్యవస్థపై ప్రజల నమ్మకం పెంచేలా సమర్థవంతమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలు నేరాలను నిర్భయంగా ఫిర్యాదు చేసే వాతావరణం సృష్టించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం గ్రేహౌండ్స్ యూనిట్ నుంచి నేరుగా నంద్యాల ఎస్పీగా వచ్చిన సునీల్ షెరాన్‌ను జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతించారు. ఇక, గత ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా బదిలీపై డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ సమర్పించనున్నారు. "నంద్యాల జిల్లా ప్రజలు భయపడనవసరం లేదు%ౌ% న్యాయం కోసం ఎప్పుడూ పోలీసులు మీతో ఉంటారు" అని ఎస్పీ సునీల్ షెరాన్ ప్రజలకు భరోసా ఇచ్చారు.

# కుప్పం నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు టిడిపిలో చేరిక



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 14 :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు చేరుతున్న సంక్షేమ పథకాలు చూసి వైసీపీ అభిమానులు కూడా టిడిపి వైపు ఆకర్షితులవుతున్నారు. ఈ నేపథ్యంలో కుప్పం మండలం గరిగచీనేపల్లి గ్రామం హరిజనవాడకు చెందిన వైసీపీకి చెందిన 12 మంది యువకులు టిడిపిలో చేరారు.కుప్పం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పిఎస్ మునిరత్నం, కేపిఎం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ సురేష్ బాబు వీరికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, పట్టణ టిడిపి అధ్యక్షుడు రాజకుమార్, రేస్కో అధ్యక్షుడు ప్రతాప్, విస్తరణ విభాగ కమిటీ సభ్యులు, 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్, కడ సలహా మండలి సభ్యుడు రామచంద్ర, స్థానిక క్లస్టర్ ఇంచార్జి హైదర్, యూనిట్ ఇన్చార్జి చంద్రన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు నరసింహన్, బూత్ ఇన్చార్జి పాండియన్, తిరుపతి, కో ఇన్చార్జి శశి, ఆర్ముగం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంగారం, యువజన అధ్యక్షుడు ప్రదీప్, మాజీ ఎంపీటీసీ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వైసీపీ నుండి టిడిపిలో చేరిన వారిలో వైసీపీ యువజన అధ్యక్షుడు మురుగన్, వాలంటీర్ పెరితంబి, మరో పదిమంది యువకులు ఉన్నారు.

# విశ్వకర్మ జయంతిని జయప్రదం చేయండి




**కుప్పం, రిపబ్లిక్ న్యూస్,సెప్టెంబర్ 14 :** కుప్పంపట్టణంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో ఈనెల 17వ తేదీన జరగబోవు విశ్వకర్మ జయంతి వేడుకలను జయప్రదం చేయాలని కుల సంఘం ప్రధాన కార్యదర్శి సత్యరాజ్ కోరారు. ఆదివారం కమ్యూనిటీ భవనం నందు విశ్వబ్రాహ్మణ కులస్తులు అధ్యక్షులు సంతోష్ ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా కుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్నిక జరిగిందని, ఈ ఎన్నికల్లో సత్యరాజ్ ను కుల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు తెలిపారు. అనంతరం నూతన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ముందుగా తనను నమ్మి ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్న కుల పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తన పదవీ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, కుల సభ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే ఈ 17వ తేదీన బుధవారం రోజు విశ్వకర్మ జయంతి పర్వదినాన్ని కుల సంఘం తరఫున ఘనంగా నిర్వహించడానికి కుల సభ్యులు నిర్ణయించారు. విశ్వకర్మ జయంతి వేడుకలలో భాగంగా బుధవారం ఉదయం 9 గంటలకు కమ్యూనిటీ భవనం నందు ప్రత్యేక పూజలతో పాటు హోమాది కార్యక్రమాలతో పాటు మధ్యాహ్నం సహపంతి భోజన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. కావున నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణ కులస్తులు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నూతన ప్రధాన కార్యదర్శి కోరారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు మునిరత్నం ఆచారి, కన్నన్ ఆచారి, రామలింగం ఆచారి, సదాశివ ఆచారి తదితర కుల సభ్యులు పాల్గొన్నారు.

# కుప్పం ఊరి నాయన పల్లి ఎస్సీ కాలనీలో తాగునీరు సమస్య



**కుప్పం రిపబ్లిక్ న్యూస్ సెప్టెంబర్ 14**చిత్తూరు జిల్లా కుప్పం మండలం గుడ్ల నాయన పల్లి పంచాయతీ ఊరినాయన పల్లి ఎస్సీ కాలనీ తాగునీరుకు చాలా ఇబ్బందిగా ఉన్నది బావులు చెరువుల్లో నీళ్లు తీసుకోవడం జరుగును ఎవరికి చెప్పిన ఎవరు సమస్యని పట్టించుకోవడం లేదు అంటున్న ఎస్సీ కాలనీ బాధ్యతలు తాగునీరు పట్టి వాళ్ళు పోసుకుంటున్నారు దళితులు అంటే చాలా హీనంగా చూస్తున్నారు దయచేసి మాకు న్యాయం జరిగేలా అధికారులు మరియు అధికార పార్టీ నాయకులు న్యాయం చేయాలని కోరుకుంటున్న గ్రామస్తులు

# నూతన ఎస్పీ సునీల్ షెరాన్ కి అభినందనలు తెలియజేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది






**నంద్యాల క్రైం, సెప్టెంబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నేడు నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా నియామకం కాబడిన సునీల్ షెరాన్ ఆదివారం బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్, జిల్లా సాయుధ బలగాల అదనపు ఎస్పి శ్రీనివాసులు ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్, ఆత్మకూరు డిఎస్పి రామాంజీ నాయక్, ఏ.ఏ.కృష్ణారెడ్డి ఏఏఓ, డిపిఓ సిబ్బంది ఖాదర్ వలీ, వెంకటేశ్వర్లు, ఫయాజ్ భాష, ఇన్స్పెక్టర్లు, సబ్ ఇన్స్పెక్టర్లు జిల్లా ఎస్పీకి మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛములతో అభినందనలు తెలియజేశారు.





# స్వాతంత్ర్య సంగ్రామ శిఖరం గాడిచర్ల హరిసర్వోత్తమరావు.

## నంద్యాల గ్రంథాలయంలో గాడి చర్ల హరి సర్వోత్తమరావు 142వ జయంతి వేడుకలు.

**నంద్యాల, సెప్టెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
స్వాతంత్ర్య సమర యోధుడిగా, పత్రికా రచయితగా, సాహితీకారుడిగా, గ్రంథాలయోద్యమ నాయకుడిగా ఆయన తెలుగు జాతికి బహుముఖ సేవలు అందించిన గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారి 142 వ జయంతి సందర్భంగా శ్రీ పింగళి సూరన స్మారక శాఖా గ్రంథాలయము నంద్యాల నందు ఆయన చిత్రపటానికి ప్రముఖులు పూలమాల వేసి నివాళులర్పించడమైనది.
ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యాయమూర్తి మరియు సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షులు ఎం.శ్రీనివాసమూర్తి గారు మాట్లాడుతూ ఆంగ్ల పదం 'ఎడిటర్' కు "సంపాదకుడు" అనే తెలుగు పదాన్ని ప్రవేశపెట్టిన వ్యక్తి, తెలుగు నేలపై స్వాతంత్ర్య పోరాటం సాగించిన యోధానుయోధుల్లో గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఒకరనీ, పత్రికా సంపాదకుడిగా, సాహితీవేత్తగా, వయోజన విద్య, గ్రంథాలయ ఉద్యమ నిర్మాతగా విశేష ఖ్యాతి గడించిన మహనీయుడు, దేశం కోసం జీవితాన్ని అంకితం చేసిన తెలుగు వీరుడని కొనియాడారు. ప్రముఖ దంత వైద్యులు కురిమేటి కిషోర్ కుమార్ గారు మాట్లాడుతూ నంద్యాలకు, గాడిచర్ల గారికి ఉన్న అనుబంధాన్ని వివరించారు, నంద్యాలలో ఎడ్వర్డ్ కార్పొరేషన్ లైబ్రరీని ఏర్పాటు చేశారనీ,1926లోనే మద్రాసు శాసనసభకు(మద్రాసు కౌన్సిల్ )నంద్యాల నుంచి ఎన్నికయ్యారనీ, ఎమ్మెల్యేగా నంద్యాల నియోజకవర్గానికి, ఆంధ్ర విశ్వవిద్యాలయ అభివృద్ధికి విశేష కృషి చేశారనీ, ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు తెలుగు నాయకులు వ్యతిరేకిస్తున్న సమయంలోనే



ఆంధ్రోద్యమం చేపట్టారనీ, శ్రీబాగ్ ఒడంబడిక రూపొందించడంలో గాడిచర్ల కీలక పాత్ర పోషించారనీ రాయలసీమకు నామకరణం చేసింది గాడిచర్ల వారేఅనీ, అప్పటివరకు "దత్త మండలాలు"గా వ్యవహరించిన "రాయలసీమ"కు.. 1928 నాటి నంద్యాల 'ఆంధ్ర మహాసభ'లో ఈ పేరు పెట్టారనీ తెలిపారు. ఉపాధ్యాయులు అన్నెం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం పేరు చెప్పగానే గుర్తుకు వచ్చే మొదటి పేరు గాడిచర్ల హరిసర్వోత్తమరావు గారు అని, గ్రంథాలయ ఉద్యమంలో ఆయన చేసిన కృషి మరవరానిదని, వయోజన విద్య ఆవశ్యకతను గుర్తించి బాగా ప్రచారం నిర్వహించారని అలాగేగాడిచర్ల ప్రోత్సాహంతో ఆంధ్ర గ్రంథాలయ సంఘం ఏర్పడిందనీ ప్రజల్లో పఠనాభిరుచి ప్రోత్సహించేలా పలు సమావేశాలు నిర్వహించారనీ తెలిపారు. తదుపరి కార్యక్రమంలో గాడిచర్ల హరిసర్వోత్తమరావుని కీర్తిస్తూ గ్రంథాలయాల ఉద్యమంలో తాను చేసిన కృషిని వివరించుచు పలు కవితలను, సాహిత్యానీ సాహితీవేత్తలయిన యువ అవధాని గంగుల నాగరాజు, నీలకంఠమాచారి, ఎం.ఎండి.రఫీ సభా ప్రేక్షకులకు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ స్కూల్ కరస్పాండెంట్ డి.వి. సుబ్బయ్య, విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు చంచు నరసింహులు, ఉపాధ్యాయులు ఎస్.మహబూబ్ బాషా, ఎం.వి. ప్రసాద్, టి.రవి, గ్రంథాలయ సిబ్బంది ఆర్.ఇ. శ్రీధర్, గ్రంథాలయ పాఠకులు ఆదినారాయణ, శ్రీనివాసులు, ప్రదీప్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన కళారాధన మాతృభూమికి కళార్చన వేడుకలు

**కళారాధన 25 సంవత్సరాల కళా సేవలు ప్రశంసనీయం:వెదుర్ల రామచంద్రరావు, ఎవిఆర్ ప్రసాద్.**

**బాలలలో సృజనాత్మక శక్తులను ప్రోత్సహించడమే కళారాధన లక్ష్యం: డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి కృష్ణ**

**14 రోజుల పోటీలలో 4000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. -విజేతలతో నవంబర్ లో బాలల దినోత్సవ సందర్భంగా కళారాధన బాలోత్సవ్ నిర్వహణ.**



వివిధ వేషధారణతో చిన్నారులు



ముగింపు సభలో మాట్లాడుతున్న వెదుర్ల రామచంద్రరావు.

**నంద్యాల , సెప్టెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో నంద్యాల ఐఎంఏ ,లయన్స్ క్లబ్ సంయుక్త నిర్వహణలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ సృజనాత్మక సంస్కృతి సమితి సహకారంతో పురస్కరించుకుని సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 14 వ తేదీ వరకు "మాతృభూమికి కళార్చన" పేరిట పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ సాంస్కృతిక పోటీల ముగింపు ఉత్సవం స్థానిక ఎన్టీఆర్ పురపాలక సెంటినరీ టౌన్ హాల్ లో ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది.కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి డాక్టర్ జి.రవికృష్ణ నిర్వహణలో జరిగిన ఈ ముగింపు ఉత్సవంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, ఆంధ్రప్రదేశ్ లయన్స్ క్లబ్ ల కౌన్సిల్ మాజీ చైర్మన్ ఎవిఆర్ ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, నటరాజు విగ్రహానికి పూలమాలవేసి ముగింపు ఉత్సవాల్ని ప్రారంభించారు.ఈ సంవత్సరం 80 విభాగాలలో 4000 మంది విద్యార్థులు పోటీలలో పాల్గొనగా,విజేతలుగా నిలిచిన 350 కి బహుమతి జ్ఞాపికలను అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు అంద చేశారు.ఈ సందర్భంగా దేశ నాయకుల వేషధారణ పోటీలు అతిథులను ఆకట్టుకున్నాయి.వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ 25 సంవత్సరాలుగా కళారాధన నంద్యాల సాంస్కృతిక వైభవానికి చేస్తున్న కృషి ఉన్నతమైనదని ప్రశంసించారు.బాలలతో మాతృభూమికి కళార్చన నిర్వహించడం ద్వారా విద్యార్థి దశలో దేశభక్తి భావాలను పెంపొందించడం, సామాజిక చైతన్యం కలిగించడం కళారాధన ఉన్నత ఆశయానికి నిదర్శనం అన్నారు.బహుమతి ప్రధానోత్సవం లో పాల్గొన్న శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ దస్తగిరి రెడ్డి మాట్లాడుతూ ఈ యాంత్రిక కంప్యూటర్ యుగంలో బాలల్లో సృజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించి తద్వారా వారి మానసిక ,వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని కళారాధన 25 సంవత్సరాలుగా నిర్విరామంగా కృషి చేస్తున్నదని అన్నారు.ఎవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ సాంస్కృతిక కళలను కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ దిశలో కళారాధన చేస్తున్న కృషి ప్రత్యేకమైనదని అభినందించారు.డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ కళారాధన వేసవిలో కళాసాధన పేరిట ఉచిత లలిత కళల శిక్షణ శిబిరాలు నిర్వహించడం, ఆగస్టులో మాతృభూమికి కళార్చన పేరిట అనేక అంశాలలో పోటీలు నిర్వహించడం, సామాజిక చైతన్యం కలిగించే నాటకాలు రూపొందించి రాష్ట్ర, దేశవ్యాప్తంగా ప్రదర్శించడం, నంద్యాల ఉత్సవాలు నిర్వహించడం, కళలను, కళాకారులను ప్రోత్సహించడం ధ్యేయంగా తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నదని అన్నారు. వచ్చే సంవత్సరం ఏప్రిల్ వరకు కళారాధన రజోత్సవ వేడుకలు నిర్వహిస్తామని అన్నారు. నవంబర్ లో బాలల దినోత్సవం సందర్భంగా మాతృభూమికి కళార్చన పోటీలలో విజేతలుగా నిలిచిన వారితో కళారాధన బాలోత్సవ్ నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ విద్యా శాఖ అధికారి శంకర ప్రసాద్, మండల విద్యా శాఖ అధికారి రామ సుబ్బయ్య,సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, కళారాధన కార్యనిర్వాహక కార్యదర్శులు ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, రవి ప్రకాష్, శ్రీకాంత్, అన్నెం శ్రీనివాసరెడ్డి సహాయ కార్యదర్శులు డిసిపి శర్మ, సుధాకర్, శివరామి రెడ్డి , లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి కోశాధికారి అమిదేల జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.న్యాయ నిర్ణేతలుగా వివిధ పోటీలకు వ్యవహరించిన శేష ఫణి, కళ్యాణి,సీతమ్మ,హుస్సేన్ మియా, రబ్బానీ, సుజాత, నీలకంఠమాచారి లకు జ్ఞాపికలు అందజేశారు.

# ఈ నెల 15న కలెక్టరేట్లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ

## - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, సెప్టెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** ఈ నెల 15న సోమవారం ఉదయం నంద్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల, డివిజన్ కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించనున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు తమ దరఖాస్తులను జిల్లా కలెక్టరేట్ కు వచ్చే అవసరం లేకుండా **meekosam.ap.gov.in** లో ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చునన్నారు. దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో ప్రస్తుత సమాచారం ఆన్లైన్లో తెలుస్తుందని లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ను సంప్రదించి తెలుసుకోవచ్చున్నారు.అర్జీదారులు తమ అర్జీలను సంబంధిత మండల, డివిజన్, మున్సిపాలిటీలలో అధికారులకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలలో సమస్యలు పరిష్కారం కాని అర్జీదారులే జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాగలరని తెలిపారు. ఉదయం 9-30 గంటలకు అధికారులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# నంద్యాల జిల్లా సమాచార శాఖ డీఐపిఆర్వో గా బాధ్యతలు స్వీకరించిన జె. మల్లికార్జునయ్య!



డిఐపిఆర్ఓ గా బాధ్యతలు స్వీకరిస్తున్న జె.మల్లికార్జునయ్య.

**నంద్యాల, సెప్టెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** సమాచార పౌర సంబంధాల శాఖ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి (డీఐపిఆర్వో)గా జె. మల్లికార్జునయ్య ఆదివారం పూర్తి అదనపు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లాలో డిపిఆర్ఓ గా విధులు నిర్వహిస్తూ కర్నూలు సహాయ సంచాలకులుగా పదోన్నతి పొందడం జరిగింది. దీంతోపాటు నంద్యాల డిఐపిఆర్ఓగా పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లాలో డీఐపిఆర్వోగా బాధ్యతలు తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా గారి సలహాలు, సూచనలు పాటిస్తూ.. శాఖా పరంగా, జర్నలిస్టుల సంక్షేమానికి, ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలు, అధికార కార్యక్రమాలను మీడియా ద్వారా మరింత విస్తృతం చేస్తామన్నారు. కార్యాలయంలో అందరూ బాధ్యతాయుతంగా కలిసికట్టుగా కర్తవ్య నిబద్ధతతో ఉద్యోగ ధర్మాన్ని నెరవేరుస్తూ జిల్లా అభివృద్ధిలో తమవంతు భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కోరారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది నూతన డీఐపిఆర్వో జె.మల్లికార్జునయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# లోక్ సభ ర్యాంకిగ్స్ లో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి 11వ ర్యాక్

**ఓర్వకల్లు ప్రతినిధి, సెప్టెంబర్ 14, (ప్రజా రిపబ్లిక్ న్యూస్)**
లోక్ సభలో పార్లమెంట్ సభ్యుల పర్ఫామెన్స్ రిపోర్ట్ ను పార్లమెంట్ ఆదివారం ఢిల్లీలో విడుదల చేసింది. 2024 జూన్ 24 నుంచి 2025 ఏప్రిల్ 4వ తేదీ వరకు పార్లమెంట్ సభ్యులు పాల్గొన్న డిబెట్లు, అడిగిన క్వశ్చన్స్, అటెండెన్స్ ఆధారంగా ఈ ర్యాంకులను పార్లమెంట్ ఇచ్చింది. ఈ నివేదికలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి 11వ స్థానంలో నిలిచారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లోక్ సభలో మొత్తం 78 ప్రశ్నలు అడగగా, 09 చర్చల్లో పాల్గొన్నారు. అదేవిధంగా లోక్ సభలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హాజరు శాతం 82.35గా ఉందని పార్లమెంట్ నివేదిక విడుదల చేసింది. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి లోక్ సభలో 11 వ ర్యాంక్ రావడం పట్ల నంద్యాల పార్లమెంట్ పరిధిలోని టీడీపీ నాయకులు, బైరెడ్డి అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



# నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్ ఐపిఎస్..!

## -శ్రీ కొత్తూరు దేవస్థానం వారిచే వేద ఆశీర్వచనం.



**నంద్యాల, సెప్టెంబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా నూతన ఎస్పీగా నియామకం కాబడిన సునీల్ షెరాన్ ఐపిఎస్ ఈరోజున బాధ్యతలు స్వీకరించారు. నంద్యాల జిల్లా నూతన ఎస్పీ సునీల్ షెరాన్ ఐపిఎస్ కు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా, పోలీస్ అధికారులు మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలుసుకొని పుష్పగుచ్ఛములతో అభినందనలు తెలియజేశారు.అనంతరం శ్రీ కొత్తూరు సుబ్బరాయుడు దేవస్థానం ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ శర్మ సిబ్బంది నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ షెరాన్ ఐపిఎస్ కు శ్రీ కొత్తూరు సుబ్బరాయుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని, నంద్యాల జిల్లా ప్రజలకు మంచి సేవలు అందించి, పేరు ప్రఖ్యాతలు పొందాలని వేద ఆశీర్వచనం చేశారు. అనంతరం శేష వస్త్రం, పూలమాలలు, స్వామివారి కంకణ ధారణ, ప్రసాదములు అందజేసి, అభినందనలు తెలియజేశారు.



printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com